తాను ఏం మాట్లాడాలో
తెలిసిన వాడు తెలివైన వాడు
తాను ఏం మాట్లాడకూడదో
తెలుసుకోగలిగినవాడు వివేకవంతుడు
-స్వామి వివేకానంద

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 184 | బుధవారం 24 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




- కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ నేతకు కీలక పదవి
- మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్న మాజీ ఎంపీ
- నియామకాన్ని ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం
- టీడీపీ-ఎన్డీఏ సంబంధాల్లో కీలక పరిణామంగా విశ్లేషణర్శ

## సుప్రీంకోర్టులో ఏఎస్‌జీగా

# కనకమేడల...

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం, డిసెంబర్ 23

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్‌కు కేంద్ర ప్రభుత్వంలో కీలక పదవి లభించింది. సుప్రీంకోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్‌గా (ఏఎస్‌జీ) ఆయన్ను నియమిస్తూ కేంద్ర న్యాయశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. ఈ నియామకంతో కనకమేడల సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కీలక కేసుల్లో వాదనలు వినిపిస్తారు. అదనపు సొలిసిటర్ జనరల్ పదవి కేంద్ర ప్రభుత్వ న్యాయవ్యవస్థలో అత్యంత ముఖ్యమైనది.

- మిగతా 2లో..

## దేశీయ వ్యవస్థలను బీజేపీ

# ఆయుధాలుగా మార్చుకుంది

- బెర్లిన్‌లో రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు
- రాజ్యాంగ, ప్రభుత్వ వ్యవస్థలు బీజేపీ గుప్పిట్లో ఉన్నాయన్న రాహుల్
- ప్రతిపక్షాల అణచివేతకు ఈడీ, సీబీఐని వాడుకుంటున్నారని ఆరోపణ
- బీజేపీ నేతలపై ఈడీ, సీబీఐ కేసు ఒక్కటి కూడా ఉండదెందుకని ప్రశ్న

బెర్లిన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 23

భారతదేశంలోని రాజ్యాంగ, ప్రభుత్వ వ్యవస్థలను బీజేపీ తన గుప్పిట్లోకి తీసుకుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. జర్మనీలోని 'హెర్టీ స్కూల్'లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను అణచివేయడానికి ఆయుధాలుగా వాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి



వచ్చినప్పటి నుంచి దేశంలోని మేధో సంస్థలు,

- మిగతా 2లో..

# నేడు నింగిలోకి 'బ్లూబర్డ్'

## - ఇస్రో వందో ప్రయోగానికి కౌంట్‌డౌన్ ప్రారంభం

సూళ్లూరుపేట - సూర్యవాస్తవం, డిసెంబర్ 23



మనదేశం మరో కీలక అంతరిక్ష ప్రయోగానికి సిద్ధమైంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో తన వందో ప్రయోగాన్ని విజయవంతం చేయడానికి పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేసింది. భారత్- అమెరికా సంయుక్తంగా చేపడుతున్న ఈ ప్రయోగం ద్వారా అమెరికాకు చెందిన 'బ్లూ బర్డ్ 2' భారీ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ఇస్రో పంపనుంది.

- మిగతా 2లో..

## నైపుణ్యం పెంచేలా

# క్వాంటం కోర్సులు

- పాఠశాలల్లో దశలవారీ కంప్యూటర్ ల్యాబులు
- ఐఐటి మద్రాసు ప్రతినిధులతో సీఎం చంద్రబాబు




అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 23

యువతకు నూతన నైపుణ్యాల కోసం త్వరలో క్వాంటం టెక్నాలజీ కోర్సులను అందించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. టెక్ విద్యార్థులు క్వాంటం, ఎఐ రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకునేలా వారికి శిక్షణ ఇప్పించడంతోపాటు పాఠశాల స్థాయి నుండే క్వాంటం టెక్నాలజీపై అవగాహన కల్పించాలని సిఎం సూచించారు. వెలగపూడి సచివాలయంలో ఐఐటి మద్రాసు ప్రతినిధులతో సిఎం మంగళవారం సమావేశమయ్యారు. తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషల్లో డిజిటల్ పద్ధతుల ద్వారా విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన కల్పించేలా రూపొందించిన ప్రతిపాదనను ముఖ్యమంత్రికి ఐఐటి ప్రతినిధులు వివరించారు. వచ్చే ఏడాది నుండి రెండేళ్ల పాటు నాలుగు విడతల్లో విద్యార్థులకు ఎఐపై అవగాహన కల్పించేందుకు యాక్షన్‌ప్లానుకు సంబంధించిన విషయాలనూ తెలియజేశారు. వాటిని పరిశీలించిన అనంతరం సిఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికీ క్వాంటం టెక్నాలజీపై అవగాహన ఉండాలని, రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్‌గా తీర్చిదిద్దుతున్న క్రమంలో ఇక్కడి

- మిగతా 2లో..



# ఇక అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే

- ప్రైవేటు ఆపరేటర్లకు మెయింటెనెన్స్
- సమీక్షలో సీఎం చంద్రబాబు

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# విజన్ అంటే ప్రచారం కాదు

- ఆ అపోహను తిప్పికొట్టేలా అమల్లో చూపాలి
- యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేయండి
- పాలసీలతో పాటు భవిష్యత్ ప్రణాళికా ముఖ్యమే
- ప్రతినెలా కార్యదర్శుల పనితీరుపై సమీక్ష
- నిర్లక్ష్యంగా ఉంటే బేషరమ్‌గా వ్యవహరిస్తాం
- ఐఏఎస్‌లు పదిరోజులకోసారి క్షేత్రస్థాయికి వెళ్లాలి
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ లెక్కలు తీయండి
- జనవరి 26లోపు సీఎస్‌కు ఇవ్వాలి
- అద్దె భవనాల్లో ప్రభుత్వ శాఖలు ఉండొద్దు
- వెంటనే ప్రభుత్వ ఖాళీ భవనాల్లోకి మార్చండి
- అన్ని శాఖల ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 23

విజన్ అంటే ప్రచారం కాదనే భావనను ప్రభుత్వ ఉద్యోగులు తొలగించుకోవాలని సీఎం ఏ రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. ఆ అపోహను తిప్పికొట్టేలా క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపిస్తేనే ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందన్నారు. అన్ని శాఖలు దానికోసం స్వల్ప, మధ్యస్థ, దీర్ఘకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. అన్ని విభాగాలు సమన్వయంతో సమర్థవంతంగా పనిచేస్తే తెలంగాణ రైజింగ్ విజన్ 2047 భవిష్యత్ లక్ష్యాలను సులభంగా సాధించొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారంనా డిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అన్ని శాఖల ఉన్నతాధికారుల తో ఆయన

- మిగతా 2లో..



## కూటమి చెప్పేవన్నీ అబద్ధాలేనని

# ఆర్బీఐ డేటా చెబుతోంది

- తమ పాలనపై టీడీపీ-జనసేన అబద్ధాలు చెబుతోందన్న జగన్
- ఆర్బీఐ లెక్కల ప్రకారం పారిశ్రామిక వృద్ధిలో ఏపీ అగ్రస్థానంలో ఉందని వెల్లడి
- పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన అంబటి రాంబాబు
- మెడికల్ కాలేజీల స్కామ్ భయంతోనే పవన్ వ్యాఖ్యలని ఆరోపణ

2లో

# దేశీయ వ్యవస్థలను బీజేపీ ఆయుధాలుగా మార్చుకుంది

(మొదటిపేజీ తరువాయి)

దర్యాప్తు ఏజెన్సీలపై దాడి జరుగుతోందని రాహుల్ ఆరోపించారు. "బీజేపీ నేతలపై ఈడీ, సీబీఐలలో ఒక్క కేసు కూడా ఉండదు. కానీ, ఎవరైతే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారో, వారిపైనే రాజకీయ కేసులు బనాయిస్తున్నారు. ఒక వ్యాపారవేత్త కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, వెంటనే బెదిరింపులు వస్తున్నాయి. దేశ వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేయడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ఈ సంస్థలను నిర్మించిందని, వాటిని దేశ ఆస్తులుగా చూసిందే తప్ప, పార్టీ సొత్తుగా భావించలేదని ఆయన గుర్తు చేశారు. భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్న రాహుల్.. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల దొంగతనం జరిగిందని మరోసారి ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ గెలిచినప్పటికీ ఫలితాలను మార్చేశారని, మహారాష్ట్ర ఎన్నికలు కూడా పారదర్శకంగా జరగలేదని ఆయన విమర్శించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు, డూప్లికేట్ ఎంట్రీలపై ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినా స్పందన లేదని, భారత ఎన్నికల యంత్రాంగంలో లోపాలు ఉన్నాయని దుయ్యబట్టారు. ప్రధాని మోదీ ఆర్థిక నమూనా విఫలమైందని, అది డెడ్ ఎండ్‌కు చేరుకుందని రాహుల్ వ్యాఖ్యానించారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ అనుసరిస్తున్న విధానాలు భారతీయుల మధ్య విద్వేషాలను పెంచి, సామాజిక ఉద్రిక్తతలకు దారితీస్తాయని ఆయన హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాదని, రెండు భిన్నమైన ఆలోచనా విధానాల మధ్య జరుగుతున్న పోరాటమని ఆయన అభివర్ణించారు. ఐదు రోజుల జర్మనీ పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ బెర్లిన్‌లోని ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. అలాగే జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిచ్ మెర్జ్‌తో పాటు మాజీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్, వైస్ ఛాన్సలర్ లార్స్ క్లింగ్‌బీల్‌లను కలుసుకున్నారు. పర్యటనలో భాగంగా బీఎండబ్ల్యూ ఫ్యాక్టరీని సందర్శించిన ఆయన, భారతదేశంలో ఉత్పాదక రంగాన్ని ఎలా బలోపేతం చేయాలనే అంశంపై అక్కడి ప్రతినిధులతో చర్చించారు.

# సుప్రీంకోర్టులో ఏఎస్‌జీగా కనకమేడల...

(మొదటిపేజీ తరువాయి)

అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్‌కు సహాయకుడిగా వ్యవహరిస్తూ, సుప్రీంకోర్టు, హైకోర్టులలో ప్రభుత్వం తరఫున వాదించాల్సి ఉంటుంది. కనకమేడల రవీంద్ర కుమార్‌కు న్యాయ, రాజకీయ రంగాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. ఆయన సీనియర్ న్యాయవాదిగా సుప్రీంకోర్టు, హైకోర్టులలో పలు కీలక కేసులను వాదించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున కూడా గతంలో వాదనలు వినిపించారు. రాజ్యాంగం, పరిపాలన అంశాలపై ఆయనకు మంచి పట్టు ఉంది. 2018 నుంచి 2024 వరకు టీడీపీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి, పార్లమెంటులో చురుకైన పాత్ర పోషించారు. టీడీపీ లీగల్ సెల్‌లోనూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉన్న తరుణంలో, ఆ పార్టీకి చెందిన నేతకు ఇంతటి ముఖ్యమైన న్యాయ పదవి దక్కడం రాజకీయంగా కీలక పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. దీనివల్ల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కేసుల్లో బలమైన న్యాయ ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉందని చెబుతున్నారు.

# కూటమి చెప్పేవన్నీ అబద్ధాలేనని ఆర్బీఐ డేటా చెబుతోంది

- తమ పాలనపై టీడీపీ-జనసేన అబద్ధాలు చెబుతోందన్న జగన్
- ఆర్బీఐ లెక్కల ప్రకారం పారిశ్రామిక వృద్ధిలో ఏపీ అగ్రస్థానంలో ఉందని వెల్లడి
- పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన అంబటి రాంబాబు
- మెడికల్ కాలేజీల స్కామ్ భయంతోనే పవన్ వ్యాఖ్యలని ఆరోపణ

**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 23**

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ ఐదేళ్ల పాలనలో (2019-24) పారిశ్రామిక రంగంలో రాష్ట్ర పనితీరుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన గణాంకాలతో, కూటమి నేతల అబద్ధాలు బట్టబయలయ్యాయని తెలిపారు. 'ఎక్స్' వేదికగా స్పందించిన జగన్, వైసీపీ ప్రభుత్వం 'బ్రాండ్ ఏపీ'ని నాశనం చేసిందని, పెట్టుబడిదారులను తరిమేసిందని టీడీపీ-జనసేన నిరంతరం ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఆరోపణల్లో కొంచెమైనా నిజం ఉండి ఉంటే పారిశ్రామిక రంగంలో ఏపీ పనితీరు దారుణంగా ఉండేదని, కానీ వాస్తవాలు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఆర్బీఐ లెక్కల ప్రకారం 2019-24 మధ్య తయారీ రంగంలో స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలో ప్రథమ స్థానంలో, దేశంలో ఐదో స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. అలాగే, పారిశ్రామిక వృద్ధిలో కూడా దక్షిణాన మొదటి స్థానంలో, దేశవ్యాప్తంగా 8వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. "ఇది బ్రాండ్ ఏపీని నాశనం చేయడమా? లేక పరివర్తనాత్మక నాయకత్వంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమా?" అని జగన్ ప్రశ్నించారు.

**పవన్ రౌడీ భాష మాట్లాడుతున్నారు: అంబటి రాంబాబు**

ఇదిలా ఉండగా, వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ ప్రసంగాలు దూకుడుగా, గందరగోళంగా ఉంటున్నాయని, ఆయన మాటలు ఆయనకే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పవన్ రౌడీ భాష మాట్లాడటం తగదని హితవు పలికారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ స్కామ్‌పై భయంతోనే పవన్ తమ పార్టీపై విమర్శలు చేస్తున్నారని అంబటి ఆరోపించారు. చంద్రబాబు ఈ కాలేజీలను తన అనుచరులకు కట్టబెట్టాలని చూస్తున్నారని, ఈ వ్యవహారంలో పవన్‌కు కూడా వాటా ఉందేమోనన్న అనుమానం కలుగుతోందని ఆయన అన్నారు.

# నేడు నింగిలోకి 'బ్లూబర్డ్'

(మొదటిపేజీ తరువాయి)

సుమారు 6.5 టన్నుల బరువు ఉన్న ఈ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చనుంది. బుధవారం ఉదయం 8.54 గంటలకు జరగనున్న ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్ మంగళవారం ఉదయం 8.54 గంటలకు ప్రారంభమైంది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో ప్రయోగ వేదిక నుంచి ఎల్‌వీఎం3 ఎం6 రాకెట్ ద్వారా ఈ వాణిజ్య ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. భూమికి సుమారు 520 కిలోమీటర్ల ఎత్తులోని లోఎర్త్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టనున్నారు. ప్రపంచవ్యాప్తంగా నేరుగా మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ సేవల కోసం ఎంతగానో ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది.

# నైపుణ్యం పెంచేలా క్వాంటం కోర్సులు

(మొదటిపేజీ తరువాయి)

అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులను తయారు చేయాలని అన్నారు. ప్రైవేటు విద్యార్థులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో 7, 8, 9 తరగతుల విద్యార్థులకు క్వాంటం టెక్నాలజీ పట్ల అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. దీనికోసం పాఠశాలల్లో దశలవారీ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేసేందుకు కేంద్రంతో సంప్రదింపులు జరపాలని తెలిపారు. 2026 జనవరి నెలాఖరులో స్టూడెంట్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహిస్తామని, ఆ సమ్మిట్లో విద్యార్థులు తమ ఇన్నోవేషన్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఆలోచన కలిగించేందుకు ఇటువంటి సదస్సులు విద్యార్థులకు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. అలాగే క్వాంటంలో స్కిల్స్ అప్‌గ్రేడ్ చేసుకోవడం కోసం కేంద్రం చేపడుతున్న నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నాలజీ ఎన్‌హ్యాన్స్‌డ్ లెర్నింగ్ వేదికను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. 50 వేలమందికి పైగా టెక్ విద్యార్థులకు క్వాంటం నైపుణ్యంపై శిక్షణ ఇవ్వాలన్నారు. 2026 నెలాఖరు నాటికి పాఠశాలలు ఆ దిశగా మారాలని సూచించారు. వివిధ ఐఐటీలు క్వాంటం విషయంలో చేస్తున్న అధ్యయనాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో ట్రూ 5జి సేవల విస్తరణపై బిఎస్ఎన్ఎల్ అధికారులతో సిఎం సమీక్షించారు. ఈ సమావేశంలో విద్యాశాఖకు చెందిన ఉన్నతాధికారులతోపాటు ఐఐటి మద్రాసు, తిరుపతి, ఐబిఎం సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

**రైతులకు ప్రయోజనం కలిగించేలా కేలండర్ : సిఎం**

రైతులకు ప్రయోజనం కలిగించేలా రబీ-ఖరీఫ్-రబీ పంటలకు సంబంధించిన కేలండర్ రూపొందించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఇందుకు అనుగుణంగానే పంటల హార్వెస్టింగ్, మార్కెటింగ్ జరిగేలా చూడాలన్నారు. ధాన్యం సేకరణ, వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రబీ-ఖరీఫ్-రబీ సీజన్లలో ఎలాంటి పంటలు వేయాలి, రైతులకు ఏది ప్రయోజనం అనే అంశాలను వారికి అవగాహన కల్పించాలన్నారు. కోల్డ్‌చైన్ సహా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను తరలించడంతో పాటు ప్రాసెసింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ మార్కెట్లకు పంట ఉత్పత్తులను తరలించేలా రైల్ కార్గో వంటి లాజిస్టిక్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. వివిధ జిల్లాల్లో నిర్ధేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎదురవుతున్న బ్యాంకు గ్యారెంటీ సమస్యల్ని పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిఎం స్పష్టం చేశారు. ఈ సమీక్ష నుంచే రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కన్వీనర్‌తో ఆయన మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించారు.

**మామిడి రైతులకు నష్టం కలిగిస్తే చర్యలు**

మామిడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం రూ.184 కోట్లు రాయితీగా చెల్లింపులు చేసిందని, ఏ రాష్ట్రంలోనూ లేనట్లుగా కేజీకి రూ.4 అదనపు ధర చెల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల ఇబ్బందులను 10 రోజుల్లో పరిష్కరించాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పండ్ల ఉత్పత్తి కేంద్రంగా ప్రకాశం, రాయలసీమ జిల్లాలు తయారుకావాలన్నారు.

# విజన్ అంటే ప్రచారం కాదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. విధినిర్వహణ లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పని విషయంలో తాను కూడా నిర్మోహమాటంగా వ్యవహరిస్తానని తేల్చిచెప్పారు. ఇకపై ప్రతినెలా అన్ని శాఖల కార్యదర్శుల పనితీరును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించాలనీ, మూడు నెలలకోసారి తానే స్వయంగా ఆయా అధికారుల పని తీరును సమీక్షిస్తానని స్పష్టం చేశారు. కిందిస్థాయి ఉద్యోగులతో ప్రభుత్వానికి ఏంకావాలో చెప్పి చేయించుకోవాల్సిన బాధ్యత కార్యదర్శులదేనని చెప్పారు.

అలాగే ఐఏఎస్ అధికారులు పది రోజులకు ఒకసారి ఆయా శాఖలు చేపడుతున్న పనుల్ని క్షేత్రస్థాయిలో సమీక్షించేందుకు ఫీల్డ్ విజిట్‌కు వెళ్లాలని ఆదేశించారు. ఆయా రిపోర్టుల్ని నేరుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపాలని చెప్పారు. ప్రజా సంక్షేమమే కేంద్రంగా ప్రభుత్వ పని తీరులో సమూల మార్పులు అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ శాఖలపై విధాన పత్రాలు రూపొందించామనీ, ఇకపై కార్యాచరణ అంతా వాటి ప్రకారమే జరగాలని చెప్పారు. అభివృద్ధిని 'క్యూర్, ప్యూర్, రేర్' విభాగాలుగా విభజించిన విషయాన్ని ప్రస్తావించారు. వాటి ప్రాధాన్యతను గుర్తుచేశారు. ప్రభుత్వం ఎంత గొప్ప కార్యాచరణ తీసుకున్నా, అది విజయం సాధించాలంటే అధికారుల సహకారం ఉండాలన్నారు. కచ్చితంగా ఇప్పటికంటే మెరుగ్గా అధికారుల పనితీరు ఉండాలని తాను ఆశిస్తున్నానని తెలిపారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ విభాగాలు, శాఖల్లో రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన దాదాపు 10 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారనీ, వారికి సంబంధించిన పూర్తి వివరాలను జనవరి 26 నాటికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందజేయాలని ఆదేశించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు, ఈపీఎఫ్ అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలన్నారు.

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇకపై అద్దె భవనాల్లో ఉండకూడదని చెప్పారు. జనవరి 26లోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను ఖాళీ చేసి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని ఆదేశించారు. ఖాళీ భవనాలు అందుబాటులో లేకుంటే, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి, సొంత భవనాల నిర్మాణాలకు అంచనాలు సిద్ధం చేయాలన్నారు. పురపాలకశాఖ సహా అన్ని ప్రభుత్వ శాఖలకు ఈ నిబంధనలు వర్తిస్తాయన్నారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు పంపితే సొంత భవనాల నిర్మాణాలనకు నిధులు విడుదల చేస్తామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) నుంచి వచ్చే నిధుల్ని అన్ని శాఖలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయిస్తే, కేంద్రం 60 శాతం నిధులు ఇస్తుందనీ, దీనిద్వారా దాదాపు 3వేల కోట్ల నిధుల్ని తెచ్చుకోవచ్చని సూచించారు. ఆ మేరకు అన్ని శాఖలు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలన్నారు. రాష్ట్ర వాటా నిధుల విడుదలకు సంబంధించిన నిర్ణయాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని ఆర్థికశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ శాఖల్లో ఫైళు పట్టుకొని తిరిగే పద్ధతి మార్చుకోవాలని చెప్పారు.

అన్ని శాఖల్లోనూ జనవరి 31 నాటికి ఈ-ఫైలింగ్ సిస్టంను అమల్లోకి తేవాలన్నారు. ఇకపై ఎవరూ కాగితాలు, ఫైళ్లు పట్టుకొని తిరగొద్దని చెప్పారు. అన్ని విభాగాలు, శాఖల పరిధిలోని కార్యక్రమాల అమలుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాష్‌బోర్డుకు ముఖ్యమంత్రి కార్యాలయ డాష్‌బోర్డును అనుసంధానం చేయాలని చెప్పారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలు, భూసేకరణ, భూ కేటాయింపులు వంటి అంశాలపై ప్రత్యేక అధికారుల్ని నియమించాలని సీఎం సూచించారు. కోర్ అర్బన్ ఏరియాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలనీ, కార్పొరేట్ తరహాలో సర్కారు స్కూళ్లలో నమోదు శాతం పెంచేందుకు రవాణా సదుపాయాలతో పాటు విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అమలును పకడ్బందీగా చూడాలని చెప్పారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో టీచింగ్ ఆస్పత్రుల ద్వారా మరింత మెరుగైన వైద్య సేవల్ని ప్రజలకు అందించాలని కోరారు. నిమ్స్ తరహాలో సనత్‌నగర్, కొత్తపేట, అల్వాల్ టిమ్స్, ఉస్మానియా, వరంగల్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవల్ని విస్తరించాలని చెప్పారు. మెడికల్ కాలేజీ ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్‌ను అనుసంధానం చేయాలని సూచించారు. అక్కడి వైద్యులు, సిబ్బందికి కూడా ప్రోత్సాహకాలు ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావుతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, పలువురు మంత్రులు పాల్గొన్నారు.

# ఇక అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే

**అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 23**

ఎపిఎస్‌ఆర్‌టిసిలో ఇక నుంచి ఎలక్ట్రిక్ బస్సులనే కొనుగొలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం ఎపిఎస్‌ఆర్ టిసిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'పల్లె వెలుగు'వైనా తప్పనిసరిగా ఎసి బస్సులే ఉండాలని చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1,450 బస్సులు కూడా ఎలక్ట్రికల్ వెహికల్స్ (ఇవి)నే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. వీటితోపాటు కేంద్రం నుంచి మరో 1,050 ఇవి బస్సులు రానున్నాయన్నారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి జిల్లాల్లో ఇవి ఛార్జింగ్ స్టేషన్లను ముందుగానే ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించిన టెండర్లను పిలవాలన్నారు. వచ్చే ఐదేళ్లలో 8,819 డీజిల్ బస్సుల స్థానంలో ఇవి బస్సులను ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. ఎనిమిదేళ్ల కన్నా ఎక్కువ కాలపరిమితి ఉన్న బస్సులను ఇవిలుగా మార్చిడి చేయాలని నిర్ధేశించారు. ప్రయాణికుల అవసరాలు తీర్చేలా, సౌకర్యాలు మెరుగయ్యేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. 2030 నాటికి దశలవారీ డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్, సిఎన్‌జి బస్సులను మాత్రమే నిర్వహించాలన్నారు. దీంతో కాలుష్యం తగ్గడమే కాకుండా సంస్థపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. అలాగే ఇ-బస్సుల మెయింటేనెన్స్‌ను ప్రైవేటు ఆపరేటర్లకు అప్పగించాలన్నారు. స్త్రీ శక్తి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో తలెత్తిన రద్దీకి తగినట్లుగా నూతన బస్సులు ప్రవేశపెట్టాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో పర్యావరణ హితంగా ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఇవి బస్సులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సిఎం తెలిపారు. స్వయం సమృద్ధి సాధించేలా రైల్వే శాఖ తరహాలో ఎపిఎస్‌ఆర్‌టిసి కార్గో రవాణాపై మరింత దృష్టి పెట్టాలన్నారు. అన్ని బస్టేషన్లకు వాణిజ్య పరంగా మరింత ఆదాయం వచ్చేలా ఆలోచన చేయాలన్నారు. థింక్ గ్యాస్ సంస్థ భాగస్వామ్యంతో చిత్తూరు-వేలూరు మార్గంలో నడిపే డీజిల్ బస్సులను సిఎన్‌ఇగా మార్చే పైలట్ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమైందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఈ సమీక్షలో రవాణాశాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, సిఎస్ విజయానంద్, రవాణాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు, ఎపిఎస్‌ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ 2కే26 పోస్టర్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

- విద్యార్థుల కోసం ఏపీ సర్కార్ సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్
- గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో జనవరి 22 నుంచి ఫైనల్స్
- పాఠశాల, కళాశాల విద్యార్థులకు రెండు విభాగాల్లో పోటీలు
- రిజిస్ట్రేషన్ల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు

**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 23**

రాష్ట్రంలోని పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఇందులో భాగంగా 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ 2%ఖ%26' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ రాకెట్రీ ఛాలెంజ్ ఫైనల్స్ 2026 జనవరి 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మూడు రోజుల పాటు గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీలో జరగనున్నాయి. ఈ పోటీలను రెండు విభాగాలుగా నిర్వహిస్తున్నారు. 16 ఏళ్లకు పైబడిన కళాశాల విద్యార్థుల కోసం 'కెమికల్ రాకెట్రీ', 6 నుంచి 12 ఏళ్ల మధ్య వయసున్న పాఠశాల విద్యార్థుల కోసం 'హైడ్రో రాకెట్రీ' విభాగాల్లో పోటీలు ఉంటాయి. సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, ఆలోచనలను వెలికితీయడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు, యువత.. ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ sciencecity.ap. gov.in/rocketry_ challenge. aspx ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## ట్రెండింగ్ లో సేవ్ ఆరావళి




కేంద్రం ఇచ్చిన సిఫార్సులను సుప్రీంకోర్టు ఆమోదించిన తరువాత 'సేవ్ అరావళి' ప్రచారం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. కేంద్రం నిర్ణయం, సుప్రీంకోర్టు తీర్పు పర్యావరణ వేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ క్రమంలో తాజాగా నిర్ణయాలు.. ఆరావళికి డెత్ వారెంట్ అంటూ కొందరు పేర్కొంటున్నారు. అయితే, కేంద్రం ఏం నిర్ణయం తీసుకుంది.. సుప్రీంకోర్టు ఏమని ఆమోదించింది.. ఆరావళికి వచ్చే ముప్పు ఏమిటి.. సేవ్ ఆరావళి ప్రచారం సోషల్ మీడియాలో ఎందుకు ట్రెండ్ అవుతోంది.. ఢిల్లీ చుట్టూ ఉన్న ఆరావళి పర్వతాల దగ్గర మైనింగ్ కి అనుమతి ఇవ్వడంతో ప్రారంభమైన రగడ తీవ్రస్థాయికి చేరింది. కంపెనీల లాభం కోసమే ఇలా ఆరావళి పర్వతాల నిర్వచనమే మార్చేశారని ప్రతిపక్షాలు నేతలు, పర్యావరణవేత్తలు ఆందోళనకి దిగారు. కేంద్రం మాత్రం 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న వాటిని పర్వతాలు అనరని.. అసలు ఆరావళి జోలికి తాము వెళ్లడం లేదని వాదిస్తోంది. దీంతో రాజకీయ రగడకి తోడు.. పర్యావరణ కోణంలోనూఆందోళనలకి తావిస్తోంది.మన దేశంలో అత్యంత పురాతనమైన పర్వతశ్రేణి ఆరావళి. ఇది 250 కోట్ల ఏళ్ల క్రితం నాటివని చెప్తారు. గుజరాత్ నుంచి రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ వరకు ఈ పర్వతాలు విస్తరించగా.. అసలు ఇతర ప్రాంతాల నుంచి ఢిల్లీకి ఇసుక తుఫాన్లు.. ధూళి వగైరా రాకుండా పెట్టని కోటలా కాపాడుతున్నాయంటారు. అసలు ఎడారులు థార్ నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా అడ్డుపడింది కూడా ఈ పర్వతాలే. ఈ పర్వతాలలో అరుదైన ఖనిజాలు ఉన్నాయి. ప్రపంచంలో ఏ పర్వతాల్లోనైనా అరుదైన జీవ జాతులు నిక్షేపాలు ఉంటాయ్. వాటి కోసం అన్వేషణలో భాగంగా ఈ సంపద అంతా నాశనం చేస్తున్నారు.ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం 100 మీటర్ల కంటే ఎత్తు తక్కువ ఉన్న ఏ కొండలనైనా మైనింగ్ చేసుకోవచ్చంటూ.. మౌంటైన్.. అంటే పర్వతాలకు కొత్త నిర్వచనం ఇచ్చింది. దీంతో మైనింగ్ కంపెనీలకు ఆరావళిలో దారి దొరికినట్లైంది. దీనిపైనే పీపుల్ ఫర్ ఆరావళీస్ అనే స్వచ్ఛంద సంస్థ ఆందోళనకి దిగింది.ఇప్పటికే అక్రమ తవ్వకాలు, అభివృద్ధి పేరిట సాగుతున్న కట్టడాలతో? హరియానా, రాజస్థాన్‌లోని చార్ఖీ దాద్రి, భీవానీ జిల్లాల్లో ఆరావళి పర్వతాలు ధ్వంసమయ్యాయి. జీవ వైవిధ్యం నాశనమైంది. పరిస్థితి మరింత దిగజారితే ఉత్తర భారతంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ఆరావళిలో గనుల తవ్వకాలను సుప్రీంకోర్టు గతంలో నిషేధించినా, అక్రమ కార్యకలాపాలు మాత్రం ఆగలేదు. ఇప్పుడు పర్వతాలకు కొత్త నిర్వచనం ఇవ్వడంతో ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్ ముప్పు పొంచి ఉంది. అదే జరిగితే, దిల్లీ వరకు థార్ ఎడారి విస్తరించే ప్రమాదముంది. గాలి నాణ్యత మరింత దెబ్బతింటుంది. అనారోగ్య సమస్యలు పెరిగిపోతాయని 'పీపుల్ ఫర్ ఆరావళీస్' హెచ్చరిస్తోంది.ఈ ఏడాది జూన్ 5న స్వయంగా మోదీనే ఆరావళి గ్రీన్ ప్రాజెక్ట్ ప్రారంభించగా.. ఇప్పుడిలా అసలు పర్వతాలంటే ఏంటంటూ కొత్త డెఫినిషన్ ఇవ్వడమే విమర్శలకు తావిస్తోంది. కేంద్రం మాత్రం ప్రతిపక్షాల ఆందోళనను తప్పుబడుతోంది. తాజా నిబంధనల వల్ల పర్వతాలకు ఎలాంటి ముప్పు వాటిల్లదని స్పష్టం చేసింది. కొత్త నిబంధనలతో 90 శాతం పర్వతాలు సురక్షితంగా ఉంచుతామని భరోసా ఇస్తూ.. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు, మార్గదర్శకాలకు అనుగుణంగానే పర్వత ప్రాంతాల రక్షణ జరుగుతోందని ప్రకటించింది. ఆరావళి ప్రాంతంలో అక్రమ మైనింగ్‌ను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పని చేస్తామంటోంది కేంద్రం.భారత దేశంలో పురాతనమైన ఆరావళి పర్వత శ్రేణి గుజరాత్ నుంచి రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ వరకు విస్తరించి ఉంది. ఈ పర్వతాలు దేశ చారిత్ర, భౌగోళిక శాస్త్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. సుమారు 700 కిలోమీటర్ల పొడవున పర్వత శ్రేణి విస్తరించి ఉంది. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా 2024లో ఒక విషయం చెప్పింది. ఆరావళిలోని తక్కువ ఎత్తు ఉండే పర్వతాలు.. థార్ ఎడారి నుంచి వచ్చే ధూళి, ఇసుకను అడ్డుకోవడంలో సహజ కవచంగా పనిచేస్తోందని తెలిపింది. ఇది ఢిల్లీ ? ఎన్సీఆర్ ప్రాంతంతో సహా బహుళ రాష్ట్రాలకు భూగర్భ జల రీఛార్జ్, గొప్ప జీవవైవిధ్యాన్ని నిలబెట్టేందుకు సహాయపడుతుంది. కొంతకాలంగా ఆరావళి పర్వతాలపై ఖనిజాలకోసం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అందువల్ల క్రమంగా కొండలు తరిగిపోతున్నాయి. పర్యావరణం దారితప్పుతోంది.. ఈ పర్వతాలు తరిగిపోతూ ఉంటే చలిగాలులు ముందుగానే ఇండియాలోకి వచ్చేస్తాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ పర్వతాల్లో 100 మీటర్ల కంటే (328 అడుగులు) తక్కువ ఎత్తు ఉన్న ప్రాంతాల్లో మైనింగ్ జరుపుకోవచ్చునని అనుమతి ఇచ్చింది. కేంద్రం తీరుపై పర్యావరణ వేత్తల నుంచి, పలు పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి100మీటర్లలోపు ఉన్న వాటిని ఆరావళి పర్వతాలుగా చెప్పలేమని, పర్వతం అనేది 100 మీటర్ల కంటే ఎత్తే ఉంటుందనీ,.. అందువల్ల తాము పర్మిషన్ ఇచ్చింది పర్వతాల్ని తొలిచేందుకు కాదని కేంద్రం పేర్కొంది. స్థానిక భూభాగాల నుండి కనీసం 100 మీటర్ల ఎత్తులో ఉన్న కొండలు లేదా ఒకదానికొకటి 500 మీటర్లలోపు ఉన్నటువంటి కొండల సమూహాలు మాత్రమే ఇప్పుడు ఆరావళి శ్రేణిలో భాగంగా గుర్తించబడతాయని కేంద్రం పర్యావరణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.సుప్రీంకోర్టు నిర్ణయం తరువాత పురాతన పర్వత వ్యవస్థల్లో ఒకటైన ఆరావళి కొండలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. సుప్రీం తీరుపై పర్యావరణ వేత్తలు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో 'సేవ్ ఆరవళి' హ్యాష్‌ట్యాగ్‌తో ఆరావళిని రక్షించాలని సోషల్ మీడియా వేదికగా నిపుణులు, పర్యావరణ కార్యకర్తలు పిలుపునిస్తున్నారు.. అంతేకాదు.. ఆరావళిని టేప్ కొలతలు లేదా ఎత్తు ద్వారా మాత్రమే అంచనా వేయలేము. దాని పర్యావరణ ప్రాముఖ్యత ద్వారా దానిని అంచనా వేయాలని గెహ్లాట్ అన్నారు.

# ఏపీలో కమలం సరికొత్త స్ట్రాటజీస్..!

**విశాఖపట్టణం – సూర్య వాస్తవం**

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు..దేశం మొత్తం బీజేపీ పాలిత రాష్ట్రాలుగా ఉండాలనేది కమలనాథుల కల. ఈ ఎజెండాతోనే 2014లో మోదీ పీఎ అయినప్పటి నుంచి..అయితే సొంతంగా..లేకపోతే కూటమి పక్షాలతో కలిపి ఒక్కో రాష్ట్రంలో జెండా పాతుతూ వస్తోంది బీజేపీ. అయితే ఏపీకి వచ్చేసరికి బీజేపీ డిఫరెంట్ సినారియోను ఫేస్ చేస్తోంది.కూటమిలో భాగంగా ఉంది. కేంద్రంలో జనసేన, టీడీపీ మద్దతు కీలకమైంది. అయినా నవ్యాంధ్రలో సొంతంగా బలపడాలనే ఆకాంక్షను మాత్రం వదిలిపెట్టడం లేదు కమలం పార్టీ లీడర్లు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నట్లుగా అధికారం ఉండగానే పార్టీని బలోపేతం చేసుకునే ప్లాన్‌లో ఉన్నారట. జాతీయ నాయకత్వం డైరెక్షన్స్ ప్రకారం అడుగులు ముందుకు వేస్తున్నారు ఏపీ బీజేపీ నేతలుగత ఎన్నికల్లో ఏపీలో బీజేపీ ఎనిమిది ఎమ్మెల్యే, మూడు ఎంపీ స్థానాలను గెలుచుకుంది. ఇక ఒక ఎమ్మెల్సీ పదవితో పాటు కొన్ని నామినేటెడ్ పోస్టులను ఆ పార్టీకి కూటమి పొత్తులో దక్కాయి. అలాగే రెండు రాజ్యసభ సీట్లు సొంతం చేసుకుంది. అయితే బీజేపీకి దక్కిన సీట్లు, నామినేటెడ్ పదవులు..పొత్తు వల్లనే అన్నది కమలనాథులతో పాటు ప్రజలందరికీ తెలిసిన ఓపెన్ సీక్రెట్.బీజేపీ 2014లో టీడీపీతో కలిసి 4 ఎంపీ, 4 ఎమ్మెల్యే సీట్లను గెలుచుకుంది. 2019లో సింగిల్‌గా పోటీ చేసే సరికి ఓటు షేర్ ఒక్క శాతం కంటే పెద్దగా రాలేదు. 2024లో మళ్లీ పొత్తుతో కమలం మరోసారి సత్తా చాటింది. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్నా..ఏపీలో కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయినా..ఏపీలో బీజేపీకి పట్టున్న ప్రాంతం ఏదంటే టక్కున సమాధానం చెప్పలేని పరిస్థితి. అర్బన్ ఏరియాల్లో బీజేపీ పట్ల జనం సానుభూతితో ఉండటం కామనే. కానీ రూరల్ ఏరియాలో మాత్రం అంతంత మాత్రమే. అయితే పట్టణ ప్రాంతాల్లో బీజేపీ బలాన్ని మరింత పెంచుకునేందుకు సరికొత్త వ్యూహాన్ని తెరమీదకు తెచ్చారు కమలనాథులు.బీజేపీ సీనియర్ నేత దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి వేడుకలను పెద్దఎత్తున నిర్వహించి.. విద్యావంతులను, పట్టణ ప్రాంత వాసులను తమవైపు తిప్పుకోవాలని చూస్తోందట. దీంతో వాజ్ పేయ్ శత జయంతి పేరిట యాత్ర అనంతపురం నుంచి ప్రారంభమైంది. శ్రీకాకుళం నుంచి విజయనగరం, విశాఖ దాకా సాగనుంది. గోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరులో కూడా ఈ యాత్ర నిర్వహించి 25న అమరావతిలో భారీ బహిరంగ సభతో ముగిస్తారట.వాజ్ పేయ్ పాలన, పనిలో పనిగా మోదీ అడ్మినిస్ట్రేషన్‌ను వివరిస్తూ జనం మద్దతు కూడగట్టే వ్యూహరచన చేస్తోందట బీజేపీ. దీనికి కేంద్రమంత్రులను బీజేపీకి చెందిన ఇతర రాష్ట్రాల సీఎంలను తీసుకొస్తున్నారు. అలాగే బీజేపీ నేషనల్ లీడర్లను కూడా ఏపీకి రప్పిస్తూ ఇప్పుడు మోదీ నాయకత్వంలో, అంతకు ముందు వాజ్ పేయ్ పాలనలో దేశానికి జరిగిన అభివృద్ధి ఏంటి.? తీసుకొచ్చిన సంస్కరణలేంటి.? అన్నదానిపై వివరించే ప్రయత్నం చేస్తున్నారుత్వరలో ఏపీలో జరగబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ తనదైన పావులు కదుపుతూ..కార్యాచరణను రూపొందిస్తోందట. ఎక్కువ సీట్లను తాము తీసుకోవడం ద్వారా గ్రౌండ్ లెవల్‌లో బలపడితే అది 2029 ఎన్నికలకు ప్లస్ పాయింట్ అవుతుందని లెక్కలు వేసుకుంటుంది. అప్పుడు కనీసం 20 సీట్ల దాకా పొత్తులో భాగంగా గెలుస్తామనేది కమలనాథుల అంచనా అంటున్నారుదీనికి తోడు ఈ మధ్యే ఏపీ బీజేపీ ఎంపీల మీట్‌లో ప్రధాని మోదీ చేసిన దిశానిర్దేశం కూడా పనిచేస్తుందని అంటున్నారు. ఏపీలో వైసీపీపై ఎటాక్ స్టార్ట్ చేయాలని మోదీ సూచించినట్లు చెబుతున్నారు. దీంతో వైసీపీ ఓటు బ్యాంకును తమవైపునకు తిప్పుకోవాలనేది బీజేపీ స్కెచ్ అన్న టాక్ వినిపిస్తోంది. ఏపీలో బలపడేందుకు బీజేపీ వేస్తున్న మాస్టర్ ప్లాన్స్ ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి మరి.

# వైసీపీలో కోల్డ్ వార్...

**కర్నూలు– సూర్య వాస్తవం**



2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి వైసీపీ డిఫరెంట్ సిచ్యువేషన్స్‌ను ఫేస్ చేస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో అంతా తామేనని.. ముందుండి నడిచిన నేతలంతా సైలెంట్ అయిపోయారు. మాజీ మంత్రులు, కీలక పదవులు చేపట్టిన నేతలు.. ఓడిపోగానే సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. చాలా నియోజకవర్గాలకు ఇంచార్జ్‌లు కూడా లేని పరిస్థితి. ఇప్పుడిప్పుడే నియోజకవర్గ ఇంచార్జ్‌లను నియమించడం.. ఇంచార్జ్‌లు యాక్టీవ్‌గా లేని నియోజకవర్గాల్లో మరొకరికి బాధ్యతలు అప్పగించడం వంటి డెసిషన్ తీసుకుంటున్నారు వైసీపీ అధినేత జగన్.ఈ క్రమంలో పార్టీ యాక్టివిటీ..ముందుండి నడిపించే నాయకులు లేక జిల్లాల్లో క్యాడర్ నిరాశలో ఉందన్నది వైసీపీ వర్గాల టాక్. చాలా నియోజకవర్గాల్లో వైసీపీ క్యాడర్, లీడర్లు సైలెంట్ మోడ్‌లోనే ఉన్న పరిస్థితి. కానీ కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఇప్పటినుంచే టికెట్ ఫైట్ నడుస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు నేతలు. నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల కోసం ఓవైపు..ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించినా అదే నియోజకవర్గంలో కంటిన్యూ అయ్యేందుకు మరికొందరు ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీగా ఉన్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైసీపీలో వర్గ విభేదాలు పీక్‌కు చేరాయి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు మాజీ ఎంపీ బుట్టా రేణుక మరోవైపు యువ నాయకుడు రాజీవ్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య కోల్డ్ వార్ రచ్చకెక్కుతుంది. ఎవరికి వారు బల ప్రదర్శనలు చేయడం, పార్టీ లైనుకు భిన్నంగా పోటాపోటీగా కార్యక్రమాలు చేయడం చర్చకు దారితీస్తోంది. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎమ్మిగనూరు వైసీపీలో విభేదాలు హీటెక్కాయి. బుట్టా రేణుక వర్గం ఒక కార్యక్రమం చేపట్టగా, రాజీవ్ రెడ్డి వర్గం మరోలా కోటి సంతకాల సేకరణలో పాల్గొన్నాయి. పార్టీ నేతలంతా కలిసి కోటి సంతకాలు సేకరణ పూర్తి చేయాలని వైసీపీ అధినేత జగన్ భావించారు. అదే విధంగా క్షేత్రస్థాయిలోనూ చెప్పుకొచ్చారు. కానీ ఆ పరిస్థితి కనిపించలేదు. ఇతర చోట్ల పరిస్థితి ఎలా ఉన్నా.. ఎమ్మిగనూరులో మాత్రం బుట్టా రేణుక వర్సెస్ రాజీవ్ రెడ్డి వర్గపోరు మరోసారి హాట్ టాపిక్ అయింది.బలమైన రెడ్డి సామాజిక వర్గం అంతా తనవైపే ఉందని రాజీవ్ రెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేస్తుండగా జగన్ చెప్పిందే తాను చేస్తున్నానని బుట్టా రేణుక వాదిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నప్పటికీ విభేదాలు పెట్టుకొని పార్టీలో చీలికలు తెస్తున్నారని క్యాడర్ రగిలిపోతోందట. ఎవరి తరఫున మాట్లాడితే ఎవరికీ కోపం వస్తుందో..ఏ నేతకు మద్దతు తెలిపితే ఎవరికి కోసం వస్తుందోనన్న డైలమా కార్యకర్తల్లో నెలకొందట. ఇటు బుట్టా, అటు రాజీవ్‌రెడ్డి వర్గాలు ఆర్థికంగా బలంగా ఉండడం, రెండు వర్గాలకు అంతో ఇంతో ప్రజాబలం ఉండటంతో ఎవరినీ కాదనలేని పరిస్థితిలో పార్టీ అధిష్టానం ఉందట. ఎమ్మిగనూరులో పరిణామాలను పార్టీ అధిష్టానం సీరియస్ తీసుకోకపోవడానికి ఇదే కారణమంటున్నారు. టికెట్ ఫైటే కాదు..ప్రజల్లోకి వెళ్లేప్పుడు కూడా ఎవరికి వారుగా వెళ్లడం ఎవరికి వారుగా కార్యక్రమాలు చేపట్టడం వంటివి క్యాడర్‌లో ఆందోళనకు దారితీస్తున్నాయట. 2024 ఎన్నికల్లో ఎమ్మిగనూరు నుంచి బుట్టా రేణుక పోటీ చేశారు. ఆ తర్వాత వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఏడాదిన్నరగా కొనసాగుతూ వచ్చారు. అయితే బుట్టా రేణుక రాజకీయ ఎదుగుదల..మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, ఆయన వర్గీయులకు మింగుడు పడటం లేదట. ఎలాగైనా ఆమెను ఎమ్మిగనూరు నుంచి పంపించాలని పట్టుబట్టి..ఇప్పటికే బుట్టా రేణుకను ఎమ్మిగనూరు వైసీపీ ఇంచార్జ్ పదవి నుంచి తప్పించారు. ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనుమడు రాజీవ్‌రెడ్డిని వైసీపీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. అయితే నియోజకవర్గం ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించినా..పార్లమెంటు సమన్వయ కర్తగా బుట్టా రేణుక ఎమ్మిగనూరులో తన వర్గాన్ని కాపాడుకుంటూ వస్తున్నారట. ఇలా రెండు వర్గాలు ఎవరికి వారే బల ప్రదర్శనకు దిగుతుండటంతో క్యాడర్‌లో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయట. వర్గపోరుకు వైసీపీ అధిష్టానం ఎలా చెక్ పెడుతుందో చూడాలి.

# కలకలం రేపుతున్న ఎఫ్ స్టీన్ ఫైల్స్

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం**

ప్రపంచవ్యాప్తంగా ఎఫ్ స్టీన్ ఫైల్స్ ఎంతటి సంచలనం సృష్టిస్తున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ వ్యవహారంలో వేలాది ఫోటోలు ఉన్నాయని.. ప్రపంచ వ్యాప్తంగా పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న వ్యక్తులంతా ఇందులో ఉన్నారని అమెరికా మీడియాలో ప్రధానంగా వార్తలు వస్తున్నాయి. దీనికి తోడు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ నుంచి మొదలు పెడితే.. ట్రంప్ వరకు అందరూ ఉండడంతో ఒక్క సారిగా కలకలం నెలకొంది. ఇటీవల అమెరికా మీడియాలో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ఫోటోలు దర్శనమిచ్చాయి. అతడితో పాటు కొంతమంది అమ్మాయిలు కూడా ఉన్నారు. కొన్ని ఫోటోలు అత్యంత దారుణంగా ఉన్నాయని.. అవి బయట పెడితే ఆ ప్రముఖుల అసలు గుట్టు బయటపడుతుందని చాలామంది అనుకున్నారు. అయితే ఇందులో కొంతమేర మతలబు చోటుచేసుకుంది. అంతేకాదు ట్రంప్ ఫోటోలు కూడా మాయమయ్యాయి. దీంతో తెరవెనక ఏదో జరిగి ఉంటుందని అందరు అనుకున్నారు. అయితే ఊహించని విధంగా సోమవారం తెల్లవారుజామున కొన్ని ఫోటోలు బయటకు రావడంతో మరోసారి కలకలం ఏర్పడింది.ఎప్ స్టీన్ వ్యవహారానికి సంబంధించిన దాదాపు 16 ఫైల్స్ మాయమైనట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు కొద్దిరోజులుగా వ్యాఖ్యానిస్తున్నాయి. అయితే వీటిలో న్యాయశాఖ సంబంధించిన వెబ్ పేజీ నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోటో మళ్లీ ప్రత్యక్షమైంది. కొద్ది రోజులు ఈ ఫోటో మిస్ అయినట్టు అమెరికా మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ ఫోటోకు సంబంధించి తాత్కాలికంగా రివ్యూ కోసమే తొలగించామని అమెరికా న్యాయశాఖ అధికారులు చెప్పడం గమనార్హం. అయితే ఆ ఫోటోలో ట్రంప్ తన భార్య మెల్లనియ, ఎప్ స్టీన్, అతడి స్నేహితురాలు గిస్లైన్ మాక్స్ వెల్ కనిపించారు.ట్రంప్ ఫోటో మాయం వెనక అమెరికాను ఆశాక అధికారులు స్పందించారు.

ఈ వ్యవహారంలో ఉన్న యువతులకు సంబంధించిన గుర్తింపులు, ఇతర వ్యవహారాలు బయటికి రాకుండా ఉండడానికి చర్యలు తీసుకున్నామని.. దాని సమీక్ష కోసం ట్రంప్ ఫోటో బయటికి రాకుండా తొలగించామని అమెరికా న్యాయశాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే ఇదంతా తాత్కాలికంగానే చేశామని.. ఈ కేసులో ఎవరైతే బాధితులుగా ఉన్నారో.. వారిని మాత్రమే తాము రక్షించడానికి దస్త్రాలలో సవరణలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఎవరి వైపు తాము పక్షపాతం ప్రదర్శించడం లేదని.. సమరూపకంతోనే వ్యవహరిస్తున్నామని వెల్లడించారు.

## సామాజిక తనిఖీ క్షేత్రస్థాయి పరిశీలన





**గాండ్లపెంట– సూర్య వాస్తవం, డిసెంబర్ 23 :** ఉపాధి హామీ పనులపై చేపట్టనున్న సామాజిక తనిఖీలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో రామకృష్ణ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. 2024 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2025 మార్చి 31 వరకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన దాదాపు రూ. 12 కోట్లు విలువైన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించనున్నారు. అదేవిధంగా నేటి నుంచి అనగా బుధవారం నుంచి మండలంలో సంబంధిత సామాజిక తనిఖీ బృందం సభ్యులు పరిశీలన చేపట్టనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు చంద్రశేఖర్, మంజునాథ్, ఈసీలు సుబ్బారెడ్డి, ఆనంద్, పిఆర్ జెఈ రెడ్డి వరప్రసాద్, సచివాలయ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన క్రైస్తవ ప్రార్థన ఆలయాలు

**- ఈఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, వైయస్ కుటుంబ సభ్యులు**



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 23 :** డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవ ప్రార్థనలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబు కాగా పులివెందులలోని సీఎస్ఐ చర్చి నందు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, వైయస్ కుటుంబ సభ్యులు పాల్గొన నున్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని పులివెందుల నియోజకవర్గ పరిధిలో క్రిస్మస్ వేడుకలకు ప్రార్థనా మందిరాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దగా నేటి రాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. క్రైస్తవులు తమ ఇంటిపై నక్షత్రం ఆకారంలో ఉన్న విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయగా మార్కెట్లో క్రిస్మస్ సామాగ్రి విక్రయించేందుకు ప్రత్యేక దుకాణాల్లో కొనుగోలుదారులతో సందడి నెలకొన్నాయి. పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో యధా విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైయస్ కుటుంబ సభ్యులు ప్రత్యేక క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న నేపథ్యంలో సిఎస్ఐ చర్చ్ ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు.

## రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే





**లింగాల – సూర్య వాస్తవం, డిసెంబర్ 23 :** పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలంలోనీ వెలిదండ్ల లింగాల గ్రామాల్లో రీ–సర్వే గురించి రెవెన్యూ అధికారులు. అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 2వ తేదీ నుండి లింగాల మండలంలోని ఏడు రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే మొదలవు తుందని ఈ సర్వేల్లో సాగులో ఉన్న వారి హద్దులు చూపించడం జరుగు తుందన్నారు. రీ–సర్వే చేసే నాలుగు రోజులు ముందు సర్వే చేసే రైతులకు నోటీసులు అందజేయడం జరుగుతుందన్నారు.ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, రెండు ఫోటోలు, అకౌంట్ నెంబ ర్‌ను రీ–సర్వే అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరేంద్ర, రీ– సర్వే డిప్యూటీ తహసిల్దార్ రమణా రెడ్డి, లింగాల సొసైటీ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి, ఆర్ఐ గంగాధర, మండల సర్వేయర్ పార్వతమ్మ, విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## జలదుర్గం ఎస్ఐని కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడు

**ప్యాపిలి– సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** మండల పరిధిలోని జల దుర్గం ఎస్ఐగా డి.అనిల్ మార్ పదవీ బాధ్య తలుస్వీకరించిన తరువాత ప్యాపిలి మండలంలోని బిజెపి నాయకులు మర్యాద పూర్వ కంగా కలవడం జరిగింది. కొన్ని స్థానిక సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కే. బి.దామోదర్ నాయుడు. కే.సి.మద్దిలేటి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, బిజెపి మండల నాయకులు చక్క మద్దిలేటి, బీజేవైఎం నాయకులు సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో

# లైంగిక వేధింపులపై అవగాహన




**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల్లో భద్రత, గౌరవం, పరస్పర మర్యాద, చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మంగళవారం నాడు లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సురక్షితమైన, సమానత్వంతో కూడిన విద్యా వాతావరణాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్ర మానికి జిల్లా మహిళా సాధికారత, శిశు సంక్షేమ శాఖ, అన్నమయ్య జిల్లా కు చెందిన సైకో–సోషల్ కౌన్సిలర్ శ్రీమతి అత్తర్ ఫీమా అంజుమ్ ముఖ్య అతిథిగా హాజంˇయ్యారు. ఆమె మాట్లాడుతూ లైంగిక వేధింపులు శారీరకంగా మాత్రమే కాకుండా మాటల ద్వారా, హావభావాల ద్వారా, సంకేతాల ద్వారా, డిజిటల్ మాధ్యమాల్లో కూడా జరుగుతాయని తెలిపారు. ముందస్తు అవగాహనే ఉత్తమ నివారణ అని ఆమె స్పష్టం చేశారు. లైంగిక వేధింపులు అంటే ఏమిటి, విద్యార్థుల హక్కులు–బాధ్యతలు, నివారణ చర్యలు, ధైర్యంగా ఫిర్యాదు చేసే సంస్కృతి, లింగ సమానత్వం మరియు పరస్పర గౌరవ భావాలపై ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. తప్పును ప్రశ్నించడం బలహీనత కాదని, అది హక్కు అని, మహిళా సెల్, కౌన్సిలర్లు, అధికార యంత్రాంగం వంటి సహాయక వ్యవస్థలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని



ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో, అప్రమత్తంగా, భయపడకుండా ఉండాలని, విద్యార్థులు గౌరవంతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సురక్షిత క్యాంపస్ సంస్కృతిని ప్రోత్సహించేందుకు అందరూ కలిసి అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో లింగ సున్నితత్వం పెరిగిందని, మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం మెరుగుపడిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథిని సన్మానించి జ్ఞాపికను బహూ కరించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ విభాగాధిపతి కే.విశాలాక్షి, అధ్యాపకురాలు సునీత, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ



**కనేకల్– సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** కళ్యాణదుర్గం సబ్ డివిజన్ పరిధిలోని కనేకల్ పోలీస్ స్టేషన్‌ను కళ్యాణదుర్గం డీఎస్పీ పి. రవిబాబు మంగళవారం వార్షికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని పరిపాలనా వ్యవస్థ, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణను సవివరంగా పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన పెండింగ్ కేసులు, కోర్టు సంబంధిత కేసుల స్థితిగతులు, ఎఫ్ఐఆర్‌లు, కేస్ డైరీలు, జనరల్ డైరీ, స్టేషన్ హౌస్ రికార్డులు, సీజ్ చేసిన వస్తువుల భద్రత వంటి అంశాలను డీఎస్పీ ప్రత్యేకంగా తనిఖీ చేశారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో నమోదు చేసి, న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు డీఎస్పీ సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడిన డీఎస్పీ రవిబాబు, విధుల నిర్వహణలో నిబద్ధత, క్రమ శిక్షణ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొం దించేలా పనిచేయాలని సూచించారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, రౌడీషీటర్లు, అనుమానితులపై నిరంతర నిఘా కొన సాగించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, కనేకల్ ఎస్ఐ నాగ మధు, ట్రైనీ ఎస్ఐ నారాయణ రెడ్డి సహా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ర్యాలీ




**వేంపల్లె– సూర్య వాస్తవం, డిసెంబర్ 23 :** ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ జాతీయ సామాజిక సేవ సంస్థ సంస్థ 6వ, 8వ యూనిట్ అధికారులు డా.డి కోనప్ప, సత్యా నందరం ఆధ్వర్యంలో జాతీయ రైతుల దినోత్సవాన్ని ఇడుపులపాయ గ్రామంలో ఘనంగా నిర్వ హించారు.

వ్యవసాయం దేశానికి వెన్నెముక, సమృద్ధిగా పంటలు పండి రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని, ప్రపంచానికి అన్నం పెట్టే రైతుల కోసం డిసెంబర్ 23వ తేదీన జాతీయ రైతుల దినోత్సవాన్ని జరుపుకుంటు న్నామని, భారత దేశ ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది రైతు దినోత్సవాన్ని నిర్వహించు కుంటామని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కుమార స్వామి గుప్తా తెలియజేశారు. రైతుల దినోత్సవ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇడుపులపాయ గ్రామంలో రైతే రాజు – రైతే దేశానికి వెన్నెముక, రైతు లేనిదే రాజ్యం లేదు – రైతు లేనిదే మనిషి మనుగడ లేదు, అన్నదాత సుఖీభవ – అన్నదాత ప్రాణదాత అంటూ నినా దాలతో, ప్లకార్డులతో గ్రామం మొత్తం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి రైతులకు రైతుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా భారత ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యువజన ద్వారా ప్రతి ఏటా రూ.6వేలు పంట పెట్టుబడి సాయం గురించి, చిన్న సన్న కారు రైతులకు సామజిక భద్రత కల్పించే ప్రధానమంత్రి కిసాన్ మందన్ యోజన పథకం గురించి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంట పాడైతే ఫసల్ బీమా యోజన పథకం ద్వారా లబ్ధి పొందవచ్చని, రైతులకు వారి వ్యవసాయ కార్యకలాపాలకు తగిన సకాలంలో రుణాన్ని అందించా లనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం గురించి, కిసాన్ వికాస్ పత్రం, వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రైతులకు తెలియజేశారు. అలాగే రైతుల పంట పొలాల్లోకి వెళ్లి సేంద్రియ ఎరువులతో పంటల సాగు వల్ల వచ్చే ప్రయోజనాల గురించి వారు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ గ్రంథాలయ సహాయకుడు అనిల్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పులివెందుల చేరుకున్న వైయస్ జగన్

**- జన సంద్రంలో జగన్ క్యాంపు కార్యాలయం**

**- జగన్‌ను కలిసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులు**





**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 23 :** పులివెందుల మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేరుకున్నారు. హెలీ ప్యాడ్ వద్ద ఆయనకు పలువురు నాయకులు పూల బొక్కేలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి వాహనంలో క్యాంప్ కార్యాలయాన్ని చేరుకున్నారు. దారి పొడుగునా నాయకులు కార్యకర్తలు అభిమానులు జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ఆయనకు స్వాగతం పలికారు. ఆయన అందరిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన కార్యాలయాన్ని చేరుకొని ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురి సమస్యలను ఆయన సావధానంగా విని సమస్యను పరిష్కరిం పజేస్తామన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా, నియోజకవర్గాల నుండి పలు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన అక్కడికి వచ్చిన నాయకులను, కార్యకర్తలను, అభిమానులను, ఆప్యాయంగా పలకరించారు. జగన్ క్యాంపు కార్యాలయంలో చేరుకునే సమయంలో యువకులు ఉత్సాహంగా ఆయనతో సెల్ఫోన్లో సెల్ఫీలు తీసుకున్నారు. జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు వచ్చిన నాయకులను, కార్యకర్తలను, ప్రజలను, అదుపు చేసేందుకు పోలీసులు బార్ గేట్లు ఏర్పాటు చేశారు.

## కోళ్లఫారంలో జీసస్ క్రైస్ట్ చర్చ్‌లో ఘనంగా ఏడవ వార్షికోత్సవం వేడుకలు

**గుత్తి – సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** గుత్తి పట్టణం కోళ్లఫారంలో జీసస్ క్రైస్ట్ చర్చ్‌లో ఘనంగా ఏడవ వార్షికోత్సవం వేడుకలు పాస్టర్ అబ్రహం ఆ ధ్వర్యంలో ఘనంగా నిర్వహించినా రు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వైపిబాబు, పాస్టర్ సొలొమోను, బిషప్ వాసు అనిల్ కాంత్, పాస్టర్ జాకోబ్, కలిసి కేకు కట్టుచేసి ఒక్కరి ఒక్కరు తినిపిం చుకొని పాటలతో ప్రార్థన ద్వారా ఏడవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం కుటుంబ సభ్యులు, పెద్దలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు. ప్రార్థన అనంత రం భోజనాలు చేసి వెళ్లారు.



## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా జూడో క్రీడాకారులు



**పామిడి - సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** ఆంధ్రప్రదేశ్ జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో నిర్వహించిన అంతర్ జిల్లా జూడో పోటీలలో అనంతపురం జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను ఘనంగా కైవసం చేసుకుంది. ఈ గొప్ప విజయం సాధించిన సందర్భంగా అనంతపురం జిల్లా జూడో క్రీడాకారులు జిల్లా కలెక్టర్ గౌరవనీయులు ఓ.ఆనంద్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పోటీలలో అనంతపురం జిల్లా నుంచి పాల్గొన్న క్రీడాకారులు వివిధ బరువు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.



**జూనియర్ బాయ్స్:**
పి.అర్జున్ - 90 కేజీలు
గోవర్ధన్ - 81 కేజీలు
యువరాజ్ - 55 కేజీలు

**జూనియర్ గర్ల్స్:**
వెన్నెల - 57 కేజీలు
సాయి హర్షిత -78 కేజీలు

**క్యాడట్ బాయ్స్:**
సంతోష్ - 60 కేజీలు
సాయి హర్షిత - o70 కేజీలు
యువరాజ్ - 50 కేజీలు

కఠినమైన పోటీ వాతావరణంలోనూ శాస్త్రీయ శిక్షణ, క్రమశిక్షణ, పట్టుదలతో ఆటలాడి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటారని క్రీడా వర్గాలు ప్రశంసించాయి. జట్టు విజయానికి కోచ్‌లు అందించిన నిరంతర శిక్షణతో పాటు జిల్లా జూడో అసోసియేషన్ అధికారుల మార్గనిర్దేశం కీలకంగా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ క్రీడాకారులను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో అనంతపురం జిల్లాలో జూడో క్రీడపై యువతలో ఆసక్తి మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ మంజుల, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి డీఎస్‌ఎ కోచ్ అలీ, అనంతపురం జిల్లా జూడో అసోసియేషన్ సెక్రెటరీ సాకే గోవిందు, సీనియర్ క్రీడాకారిణి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కార్యదర్శి మనవరాలు పుట్టిన రోజు వేడుకలు




**వేంపల్లె - సూర్య వాస్తవం, డిసెంబర్ 23** : కడప జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి మనవరాలు సింగారెడ్డి దేవర్షి రెడ్డి పుట్టినరోజు వేడుకలు వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం జయరామి రెడ్డి స్వగృహంలో టీడీపీ అభిమానులు, కార్యకర్తల మధ్య భారీ కేక్ కట్ చేసి సింగారెడ్డి దేవర్షి రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయ కులు, వేంపల్లి మండల నాయకులు నంభూరి సుదర్శన్, శ్రీకాంత్ రెడ్డి, మాధవ రెడ్డి, ఆదిత్యా రెడ్డి, సింగారెడ్డి జయ శంకర్ రెడ్డి, కమ టం హరికుమార్ రెడ్డి, వార్డు సభ్యులు కంతూరి వెంకటేష్, అశోక్, ఆకుల సురేష్, గంగాధర్, దేవస్థానం సభ్యులు రామాంజనేయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సింగారెడ్డి దేవర్షి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుకి శుభాకాంక్షలు
### - ఏపీసీసీ జనరల్ సెక్రెటరీ అల్లాబకష్



**రాయచోటి-సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన అమర్జహ బేగ్ మహమ్మద్ నియమితుల యిన సందర్భంగా ఏపీసీసీ జనరల్ సెక్రెటరీ షేక్అల్లాబకష్ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను ఎండగట్టే నాయకు రాలు, ధైర్యశాలి అమర్జహాన్ బేగం అని ఆయన కితాబు ఇచ్చారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నియమించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గేకి, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ, ఏపీసీసీ అ ధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డికి అల్లాబకష్ కృతజ్ఞతలు తెలిపారు.

# డీఎస్పీ రవిబాబు బృందానికి ఘన సన్మానం

- పోలీస్ సేవలు మరువలేనివి
- పోలీసులపై ప్రశంశలు కురిపించిన ఎమ్మెల్యే
- ఏబిసిడి అవార్డు పొందిన రాయదుర్గం పోలీసులకు సన్మానం చేసిన ఎమ్మెల్యే కాలువ



**రాయదుర్గం - సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** కళ్యాణదుర్గం డివిజన్, డీఎస్పీ రవిబాబు బృందంకి అరుదైన గౌరవం దక్కింది. డీఎస్పీ రవిబాబు బృందాన్ని పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, ఆర్డిఓ వసంత బాబు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలు శ్రీని వాసులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పోలీసులు సేవలు మరువలేని అని, పోలీసులు అంకితభావంతో పని చేసి నప్పుడే అరుదైన గౌరవం దక్కుతుందని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కొనియాడారు. ఏబిసిడి ( అవార్డు ఫర్ బెస్ట్ క్రైమ్ డిటెక్షన్) అవార్డులు రాయదుర్గం పోలీసులు అందు కోవడంతో డీఎస్పీ రవిబాబు బృందాన్ని ఎమ్మెల్యే అభినం దించారు. రాష్ట్రంలో సైబర్ నేరగాళ్ళ బాధితుల రోజు రోజుకు పెరుగుతు న్నాయన్నారు. రాజ కీయ నాయకులు అధికారుల సైతం సైబర్ నేరగాళ్లకు భలేవుతున్నారన్నారు. సైబర్ నేరగాల వల్ల కొంతమంది బాధ్యతలు



ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళనకర మని





పేర్కొన్నారు. సైబర్ నేరగాలను ఛేదించడంలో రాయ దుర్గం పోలీసులు ప్రతిభను చాటి చెప్పారని పోలీసులపై ప్రశాంశాల వరాలు కురిపించారు. దేశంలో మారుమూల ప్రాంతమైన నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సైబర్ నేరగాలను గుర్తించి, నేరగాళ్లతో మమేకమై చాకచక్యంగా అరెస్టు చేయడం, రాయదుర్గం పోలీసులకు అరుదైన గౌరవం దక్కిందని, డీఎస్పీ రవిబాబు బృందాన్ని అభినంద నీయమన్నారు. ఈ కేసును విజయవంతంగా డీఎస్పీ బృందం చేదిం చడంతో రాష్ట్ర డిజిపి చేతులు మీదుగా ఏబిసిడి అవార్డు పొందడం గర్వ కారణమని పేర్కొన్నారు. రూరల్ పరిధిలోని వేపరాల గ్రామంలో చెందిన బాధితుడు సైబర్ నేరగాళ్లపై కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యం లో సిఐలు, వెంకటరమణ, జయ నాయక్, వారి బృందం కలిసి ఈ కేసును చేదించడం ప్రశాంశ నియమన్నారు. రాబోయే రోజుల్లో పోలీసులు ఇలాంటి మరెన్నో క్లిష్టమైన కేసులను సేధించి , మరెన్నో అవార్డులను పొందాలని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆకాంక్షించారు.

# 104 ఎంఎంయు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**నెల్లూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** 104 ఎంఎంయు ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరి ష్కరించాలని కోరుతూ ఆ యూనియన్ నాయకులు మంగళవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరబిందో సంస్థ చెల్లించిన చివరి నెల వేతనాలను ప్రతి ఉద్యోగికి కొనసాగించాలన్నారు. ఇప్పటివరకు తగ్గించిన వేతనాలను బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు.104 ఉద్యోగులపై భవ్య యాజమాన్యం వేధింపులు, సోకాజ్ నోటీసులు, సస్పెండ్ చర్యలు ఎత్తివేయాలన్నారు. రద్దు చేసిన 15 క్యాజువల్ లీవ్లను వెంటనే పునరుద్ధరించాలని తెలిపారు. ఐదేళ్ల కాల పరిమితి పూర్తి చేసుకున్న 104 వాహన డ్రైవర్లకు నూతన స్లాబ్ ప్రకారం వేతనాలు చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తులు చేసిన జీవో నెంబర్ 7 ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్లకు 18500 రూపా యల వేతనం చెల్లించాలన్నారు. తొలగించిన బఫర్ సిబ్బందిని పునరుద్ధరించడంతోపాటు ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం మేరకు వెంటనే అదనపు సిబ్బందిని నియమించాలని అన్నారు. స్థానికత ఆధారంగా ఉద్యోగులకు బదిలీల అవకాశం కల్పించాలన్నారు. వాహనాలకు ప్రతినెలా సర్వీస్ నిర్వహించి, పూర్తి కండిషన్లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.తగ్గించిన పిఎఫ్ వాటాలను పునరుద్దించాలని కోరారు.అలాగే పేస్లిప్,నియామక పత్రాలు అందించాలన్నారు. గత అరబిందో సంస్థ 104 ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాడ్యుటి, ఎర్న్ లీవులు,ఏప్రిల్ నెల వేతనంలో కోత విధించిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. 104 ఉద్యోగులకు 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఫిజికల్ రికార్డుల పేరుతో 104 ఉద్యోగులపై పెడుతున్న పని భారాన్ని తగ్గించాలని కోరారు.104 ఉద్యోగుల సమస్యలపై ప్రతి నెల సంఘం నాయకులతో జిల్లా కలెక్టర్ సమక్షంలో గ్రీవెన్స్ నిర్వహించాలని అన్నారు.104 వాహనాల నిర్వహణను ప్రభుత్వమే చేపట్టాలని అన్నారు.104 ఎం ఎం యు లొకేషన్, వాహనాలలో స్టేషనరీ కోసం 5000 రూపాయల అడ్వాన్సు ఏర్పాటు చేయాలన్నారు. ఓకే డ్రైవర్ తో రెండు 104 వాహనాలను నడిపించే పద్ధతిని నిరోధించి, అవసరమైన సిబ్బందిని నియమించాలన్నారు. ప్రభుత్వ ఒప్పందం మేరకు ప్రజా సౌకర్యార్థం అన్ని రకాల మందులు అందుబాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో 104 ఎం ఎం యు యూనియన్ నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.సతీష్ కుమార్,అధ్యక్షులు వి.రమేష్,ప్రధాన కార్యదర్శి ఎల్. సత్య ప్రకాష్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. వాసు, పెంచలయ్య, బి జయరామ్, షేక్. యస్దాని, ఉపాధ్యక్షులు వెంకటరమణయ్య, జాయింట్ సెక్రటరీలు పి.నాగరాజు, అరవింద్, ఉప వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ కుమార్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.



## నేటి నుండి భగవద్గీత పారాయణం ప్రారంభం



**పులివెందుల రూరల్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** పులి వెందుల మండల పరిధిలోని ఎర్రబల్లి పంచాయతీ నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఉన్న శ్రీరామ దేవాలయంలో నేటి నుండి భగవద్గీత పారాయణం జరుగుతుంది. 24వ తేదీ అనగా నేడు మొదలుపెట్టి 30వ తేదీ అనగా ఏడు దినములు ఈ భగవద్గీత పారాయణం ఉంటుంది. ఇది ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకు మేలుకొలుపు ద్వారా శ్రీరామ దేవాలయంలో ఆ భగవద్గీత చదువుతున్నవారు. కీర్తన చేసి ఐదు గంటలకు భగవద్గీత పారాయణం చదవడం జరుగుతుంది కాబట్టి మన నల్లపరెడ్డి పల్లె గ్రామ ప్రజలందరూ ప్రతిరోజు ఈ భగవద్గీత పారాయణం ఇంటే కనక ప్రతి ఒక్కరికి పుణ్యం లభిస్తుంది కాబట్టి ఈ భగవద్గీత పారాయణానికి అందరూ వస్తారని ఆశిస్తు అలాగే ఈ భగవద్గీత పారాయణం చదివే వారికి మన గ్రామస్తులు ప్రతి రోజు ఎవరో ఒకరు వారికి భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. రేపటి దినం అనగా మొదటి రోజున వెన్నపూస రమాదేవి ఈ భగవద్గీత పారాయణం చదివే వారికి భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది. కాబట్టి ఆ అన్నదాన దాతలకు మనసారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము అని తెలిపారు.

## అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

### - పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని, రాబోయే రోజుల్లో అన్ని వర్గాలను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ లో ముందుకెళ్తామని పులివెందుల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోనాల ఖాదర్, పులివెందుల మండల అధ్యక్షుడు మొయిళ్ల శివ కళ్యాణ్ రెడ్డి, పులివెందుల పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విజయ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పులివెందులలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా, అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రజాపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు చంద్ర బాబు, రాయపాటి రాజా, డివి నాగరాజు శివ శంకర్, రఫీ ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఉనికిపై దాడిని ఖండిస్తున్నాం

### - వైసీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు రహంతుల్లా



**వేంపల్లె – సూర్య వాస్తవం, డిసెంబర్ 23 :** బీహార్ సిఎం నితిష్ కుమార్ చర్య మహిళల ఉనికిపై దాడే! అని వైసిపి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు పఠాన్ రహంతుల్లా తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఓ మహిళ వైద్యురాలి హిజాబ్‌ని తొలగించిన విషయంపై బీహార్ సిఎం నితిష్, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నా ఎవరైనా, ఏ పార్టీ వారైన సంయమనం, బాధ్యత తో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. నితిష్ చర్య యావత్ ముస్లిం సమాజాన్ని కించపరిచినట్లే అని మండిపడ్డారు. అలాగే ఇది మహిళల గౌరవం, వ్యక్తిగత స్వేచ్ఛ, ఉనికిపై దాడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖదీరుల్లా, బాబావలి, రఫి, షామీర్, షాకీర్, రహంతుల్లా, అబ్దుల్లా, హుస్సేన్, వాహిద్, బాంబే అబ్దుల్లా, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మార్పులోనూ న్యాయవాదుల పాత్ర కీలకం



**లక్కిరెడ్డిపల్లి– సూర్య వాస్తవం, డిసెంబర్ 23 :** ప్రతి మార్పులోను న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని కీలకమని లక్కిరెడ్డిపల్లి ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ భరత్ కమల్ పేర్కొన్నారు. మంగళ వారం లక్కిరెడ్డిపల్లె సివిల్ కోర్టులో భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్ ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్ అధ్యక్షతన పుస్తకావిష్కరణ, డైరీ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్టిక్ భరత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐపీసీ తో బి ఎన్ ఎస్ ను పోల్చుతూ భారత న్యాయవాదుల సంఘం తీసుకొచ్చిన పుస్తకా విష్క రణ ఎంతో కీలకమైంది అన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహాత్మా గాంధీ భారత రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ, రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్‌లు అందరూ న్యాయవాదులే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు

# వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి

### - ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



**వేంపల్లి – సూర్య వాస్తవం డిసెంబర్ 23 :** భారతరత్న, భారత మాజీ ప్రధాని స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ 123 వ జయంతిని మంగళవారం వేంపల్లి లోకాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ చరణ్ సింగ్ అసలు సిసలు రైతు నాయకుడని, అందువల్లనే భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును జాతీయ రైతు దినోత్సవం గా ప్రకటించింది అన్నారు. ప్రస్తుతం అటు రాష్ట్రంలో, ఇటు దేశంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది .రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు. రైతులు రుణగ్రస్తులై అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు .వ్యవసాయము దండగ అనే పరిస్థితి వచ్చింది. రైతు బిడ్డకు పెళ్లి కావడం లేదు. పంటల భీమా ,పంట నష్టపరిహారం సక్రమంగా అమలు కావడం లేదు .కనీసం రైతు దినోత్సవం సందర్భంగా అయినా సరే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల గురించి ఆలోచించాలి .గతంలో 2008లో వ్యవసాయ రుణాల మాఫీ చేయడం జరిగింది. ఈ 17 సంవత్సరాల లో ఒక్కసారి కూడా రైతు రుణమాఫీ చేయలేదు. కనీసం ఈ రైతు దినోత్సవం సందర్భంగా అయినా సరే కేంద్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం ,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షులు రామాంజనేయరెడ్డి, వేముల మండల శాఖ అధ్యక్షులు వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, వేమయ్య, వేమా రాజా, బద్రి ,రాఘవయ్య, రవి, వినయ్, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ, లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు ఆర్థిక మాంత్రికుడు

- గొప్ప పరిపాలనా దక్షుడు
- పీవీకి భారతరత్న ఇవ్వాలి
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 23 :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు గొప్ప పరిపాలనా దక్షుడని, ఆర్థిక మాంత్రికుడని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. మంగళవారం వేంపల్లిలో స్వర్గీయ పీవీ నరసింహారావు 21వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ పీవీ నరసింహారావు బహుముఖ ప్రజ్ఞాశాలి, బహు భాషా కోవిదుడు, స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న, సాహితీ కృషివలుడు, రచయిత అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా ఆరు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి సేవ చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భూసంస్కరణలు అమలు చేశారు. ప్రధానమంత్రిగా ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి కాపా డిన ఆర్థిక మాంత్రికుడు పీవీ నరసింహారావు. పీవీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అని తులసి రెడ్డి కీర్తించారు.

## దివ్యాంగులకు దుస్తుల పంపిణీ

### - మహోన్నత సేవాతత్పరులు తొడిమి నాగిరెడ్డి చిరస్మరణీయులు
### - వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** ముసల్ రెడ్డిపల్లెకు చెందిన దివంగత విశ్రాంత ఉపాధ్యాయులు తొడిమె నాగిరెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని, వారికుటుంబ సభ్యుల ఆధ్వ ర్యంలో పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏడి. ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ నాగిరెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. ఆయనపవిత్రఆత్మకు శాంతి చేకూ రాలని అందరూ రెండునిమిషాలు మౌనం పాటిం చారు. అనంతరం నాగిరెడ్డి కుటుంబ సభ్యులు సమకూర్చిన దుస్తులను 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు.అనంతరం దివ్యాంగులు ఏడి. ప్రభాకర రెడ్డిని దృశ్యాలువాతో ఘనంగా సత్కరిం చారు. ఈసందర్భంగా తమటం చంద్రఓబులరెడ్డి కామసముద్రం గ్రామంలోని మారెమ్మ గుడికి 5116 రూపాయలు విరాళంగా అందించారు. తదనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి నాగభూషణ్ రెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, తమటం చంద్రఓబులరెడ్డి, వైయస్ జగన్ కార్యాలయ కోఆర్డినేటర్ తొడిమె రఘునాథరెడ్డి, నాగిరెడ్డి కుటుంబసభ్యులు శ్రీదేవి, వాణి, భార్గవ్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, భాగ్యమ్మ, జయరామిరెడ్డి, సుబ్బారెడ్డి, రాజా, రాము, శంకరయ్య, పుల్లయ్య, భాస్కర్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### - వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 23 :** వార్డులలో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలని మున్సిపల్ వైకాపా ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, అతను ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్ లు అన్నారు. మంగళవారం పట్టణంలోని నగిరిగుట్ట 28వ వార్డులో రెడ్డమ్మ వీధి, మంగళ వీధి పలు ప్రాంతాలలో వారు సచివాలయ ఉద్యోగస్తులతో, నీళ్ల వదిలే వ్యక్తులతో కలసి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని డ్రైనేజీ సమస్యలను, నీటి సమస్యలను, వీధి దీపాల సమస్యను,ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలని వారు తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే ఆ సమస్యను పరిష్కారానికి కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 23 :** భవిత దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రంలో ముందస్తు క్రిస్ మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఇఓ స్టాలిన్ ఐజాక్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. కులాలకు మతాలకు అతీతంగా అన్ని పండుగలు సంప్రదాయాలు గా జరుపుకోవాలని ఎంఇఓ పిలుపునిచ్చారు. నేటి తరం వాళ్ళకి భిన్నత్వంలో ఏకత్వం కలిగి అందరూ కలిసి మెలిసి జీవించాలని ఎమ్ పిపిఎస్ మెయిన్ స్కూల్ హెచ్ ఎమ్ ఆంజనేయులు తెలిపారు. వేంపల్లి భవిత కేంద్రంలో అన్ని పండుగలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని ఆర్ టీడి టీచర్ వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపిఎస్ సులోచన , ఐఈఆర్పి ఎస్ యశోద, సుజాత, ఫిజియోథెరపిస్ట్ డా. ఆనంద, ఎమ్ ఆర్ సి సిబ్బంది, సీఆర్ పీలు కళ్యాణి, సూర్యకుమారి , అబ్దుల్ ఖాదర్, కవిత, మాధవి, సుజాత , మెయిన్ స్కూల్ పిల్లలు, అంగన్వాడీ పిల్లలు, రిటైర్డు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లయోలా డిగ్రీ కళాశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** పులివెందుల పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన చిన్నప్ప, యన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్లు కళ్యాణి రెడ్డి, వెళవలి సుధీర్ ఆధ్వర్యం లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫాదర్ రాజేష్, ఫాదర్ బాల ముఖ్య అతిథిగా హాజరయ్యి కళాశాల విద్యార్థులతో కలిసి ఈ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ యొక్క గొప్పతనాన్ని, ప్రాముఖ్యతను వివరించి, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని కళాశాల సిబ్బంది, విద్యార్థులతో కలసి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హీరోయిన్ల డ్రెస్‌లపై శివాజీ వ్యాఖ్యలు

## - చిన్మయి స్ట్రాంగ్ రిప్లై

హైదరాబాద్ : చెప్పే విషయం మంచిదే కావొచ్చు చెప్పే విధానం బాగుండాలి.. మాట్లాడే భాష బాగుండాలి కొంతమంది స్టేజీపై మైక్ పట్టుకుంటే చాలు తామేం మాట్లాడుతున్నారో గమనించకుండా నోటికేదివస్తే అది మాట్లాడేస్తుంటారు.. అలాంటి ఘటనే సోమవారం జరిగిన 'దండోరా' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో జరిగింది. సినీనటుడు శివాజీ మాట్లాడుతూ... హీరోయిన్ల డ్రెస్సింగ్ స్టయిల్ పై వ్యాఖ్యానించారు. మరీ ముఖ్యంగా రెండు బూతు పదాల్ని స్టేజీపై బహిరంగంగా అనడం చర్చనీయాంశమైంది. శివాజీ మాటలకు సింగర్ చిన్మయి స్పందించారు. మహిళలను ఎలా చూస్తున్నారో అర్థమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈవెంట్‌లో శివాజీ మాట్లాడుతూ... ' హీరోయిన్లు ఏ బట్టలు పడితే ఆ బట్టలు వేసుకునిపోతే దరిద్రం అనుభవించాల్సి వస్తుంది. మీ అందం చీరలోనో, నిండుగా కప్పుకొనే బట్టల్లోనే ఉంటుంది తప్పితే సామాను కనిపించే దానిలో ఏం ఉండదు. చూసినప్పుడు నవ్వుతారు గానీ దరిద్రపు ము ఇలాంటి బట్టలెందుకు వేసుకున్నావ్, మంచివి వేసుకోవచ్చుగా బాగుంటావుగా అని లోపల అనుకుంటారు కానీ బయటకు చెప్పరు. గ్లామర్ అనేది ఒకదశ వరకే ఉండాలి. స్వేఛ అనేది అదృష్టం. దాన్ని కోల్పోవద్దు ' అని శివాజీ అన్నారు. అయితే ఇందులో ఓ బూతు పదంతోపాటు సోషల్ మీడియాలో ఎక్కువగా మాట్లాడుకునే సామాను అనే చిల్లర పదం ఉపయోగించడం వివాదాస్పదమైంది.

**సింగర్ చిన్మయి స్పందన ...**

శివాజీ పబ్లిక్‌గా స్టేజీపై చేసిన వ్యాఖ్యలపై సింగర్ చిన్మయి ఘాటుగా స్పందించారు. 'తెలుగు నటుడు శివాజీ.. బూతు పదాలతో హీరోయిన్లకు అనవసర సలహా ఇచ్చాడు. ఆయా పదాల్ని ఎక్కువగా పోకిరీలు ఉపయోగిస్తారు. ఓ అద్భుతమైన సినిమాలో శివాజీ విలన్‌గా నటించాడు. తద్వారా పోకిరీలకు హీరో అయిపోయాడు. ఇక్కడ పాయింట్ ఏంటంటే పబ్లిక్‌గా ఇలాంటి పదాలు వాడటం. ఆయనేమో జీన్స్, హూడీ వేసుకున్నాడు. మరి ఆయన చెప్పిన దానిబట్టి చూస్తే ధోతీ కట్టుకుని భారతీయ సంప్రదాయాన్ని అనుసరించాలిగా. ఒకవేళ ఆయనకు పెళ్లయి ఉంటే బొట్టు, మెట్టెలు కూడా పెట్టుకోవాలి. అసలు మహిళలని ఇక్కడ ఎలా చూస్తున్నారో అర్థమవుతోంది' అని చిన్మయి ఆవేదన వ్యక్తం చేశారు.

# సంక్రాంతి బరిలో తమిళ చిత్రాలూ సై...





ఏటేటా సంక్రాంతి సీజన్‌లో తెలుగు సినిమాలతో పాటుగా మిగతా ఇండిస్ట్రీల నుంచి కూడా కొన్ని సినిమాలు బరిలో నిలుస్తుంటాయి. ఈ సారి కూడా తమిళ ఇండిస్ట్రీ నుంచి కొన్ని సినిమాలు బరిలోకి దిగబోతున్నాయి. ఈసారి సంక్రాంతికి మొదటగా థియేటర్లలోకి వస్తున్న తెలుగు సినిమా 'రాజాసాబ్'. ప్రభాస్ నటించిన ఈ సినిమా జనవరి 9న థియేటర్లలో విడుదల కానుంది. ముందురోజే ప్రీమియర్స్ కూడా వేసే ఆలోచనలో నిర్మాతలు ఉన్నారు. దీనికి పోటీగా తమిళ హీరో విజరు చివరి మూవీ 'జన నాయగణ్' ఉంది. ఇది 'భగవంత్ కేసరి' రీమేక్ అనే టాక్ బలంగా ఉంది. ఒకవేళ ఇది నిజమైతే మాత్రం తెలుగులో జనాలు ఆదరిస్తారా అనేది చూడాలి? ఎందుకంటే విజరు లాస్ట్ సినిమా అంటే తమిళనాడులో భారీ ఎత్తున సెలబ్రేషన్స్ ఉంటాయి. మరి తెలుగులో ఏ స్థాయిలో ప్రభావం చూపుతుందనేది వేచి చూడాల్సిందే. ఈ రెండు సినిమాలు విడుదలైన మరుసటి రోజు అంటే 10న 'పరాశక్తి' రాబోతుంది. శివకార్తికేయన్, శ్రీలీల హీరోహీరోయిన్లుగా నటించారు. జయం రవి, అధర్వ కీలక పాత్రలు చేశారు. సుధా కొంగర దర్శకురాలు. పీరియాడికల్ కాన్సెప్ట్‌తో తీసిన ఈ మూవీపై తెలుగులో ఇప్పటివరకు పెద్దగా ప్రచారం రాలేదు. ఈ రెండు చిత్రాలు డబ్బింగ్‌లో వచ్చేవే. వీటి తర్వాత 12న చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు', 13న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 14న నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు', 15న శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి' తదితర తెలుగు సినిమాలు విడుదల కానున్నాయి. టాలీవుడ్‌లో సంక్రాంతి పండుగకు మంచి క్రేజ్ ఉంది. ఈసారి చిరంజీవి సినిమా ఉండటంతో అభిమానుల్లో బాగా ఆసక్తి ఉంది. అందులోనూ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిన సినిమా కావటంతో మరింత చర్చనీయాంశంగా మారింది. విజరు జననాయగణ్ సినిమాపై కూడా తెలుగు ప్రేక్షకుల్లోనూ ఆసక్తి నెలకొంది. పండుగ దగ్గరపడే కొద్దీ ఆయా చిత్రాలను తీసిన నిర్మాతలు తమ సినిమాల ప్రచారాలను ఉధృతం చేశారు. ఆయా చిత్రాల యూనిట్ ప్రతినిధులు వాటిల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.



# షెఫాలీ మెరుపులు... శ్రీచరణి, వైష్ణవి మాయాజాలం



విశాఖపట్నం: ఎసిఎ-విడిసిఎ మైదానంలో శ్రీలంక మహిళలతో జరిగిన రెండో టి20లోనూ భారతజట్టు ఘన విజయం సాధించింది. తొలుత తెలుగు తేజం శ్రీచరణికి తోడు వైష్ణవి శర్మ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో శ్రీలంక జట్టు కేవలం 128 పరుగులకే పరిమితమైంది. ఆ లక్ష్యాన్ని భారత ఓపెనర్ షెఫాలీ వర్మ(69నాటౌట్‌బీ 34బంతుల్లో 11ఫోర్లు, సిక్సర్) ధనా ధన్ ఇన్నింగ్స్‌కి తోడు రోడ్రిగ్స్(26) బ్యాటింగ్‌లో మెరుపులు మెరిపించడంతో కేవలం 11.5ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. 2వ వికెట్‌కు షెఫాలీ, రోడ్రిగ్స్ కలిసి 58పరుగులు జతచేసి గెలుపు తీరాలకు చేర్చారు. గెలుపుకు ఒక్క పరుగు దూరంలో ఉండగా హర్మన్‌ప్రీత్(10) ఔటయ్యింది. పవర్ ప్లే 6 ఓవర్లు ముగిసేసరికే భారతజట్టు వికెట్ నష్టానికి 68 పరుగులు చేసింది. ఈ గెలుపుతో ఐదు టి20ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యతలో నిలువగా.. మిగిలిన మూడు టి20లు తిరువనంతపురం వేదికగా జరగనున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకను తొలి ఓవర్లోనే క్రాంతి గాడ్ షాక్ ఇచ్చింది. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ విష్మి గుణరత్నే(11)ను రిటర్న్ క్యాచ్ అందుకొని పెవీలియన్‌కు పంపింది. అనంతరం ఫోర్, సిక్సర్‌తో మెరుస్తున్న కెప్టెన్ చమరి ఆటపట్టు (31)ను స్నే%ఎ% రాణా ఔట్ చేసింది. మిడాన్‌లో పెద్ద షాట్ ఆడిన ఆటపట్టు క్యాచ్‌ను అమన్‌జ్యోత్ కౌర్ అందుకొని పెవీలియన్‌కు పంపింది. క్రాంతి, స్నే%ఎ% రాణా విజృంభణతో లంక టీమ్ పవర్ ప్లే లోనే రెండు వికెట్లు కోల్పోయింది. 38పరుగులకే రెండు వికెట్లు పడిన శ్రీలంకను హాసిన పెరీరా(22), హర్షిత సమరవిక్రమ(33) కలిసి ఆదుకున్నారు. శ్రీలంక 82పరుగుల వద్ద మూడో వికెట్లు కోల్పోగా.. 16ఓవర్లు ముగిసేసరికి 3వికెట్ల నష్టానికి 104 పరుగులతో పటిష్టంగా ఉన్నా.. చివర్లో స్పిన్నర్లు వైష్ణవి శర్మ, శ్రీచరణి లంకను కట్టడిచేశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షెఫాలీ వర్మకు దక్కింది. మూడో టి20 శుక్రవారం జరగనుంది.

**స్కోర్‌బోర్డు:** శ్రీలంక మహిళల ఇన్నింగ్స్: గుణరత్నే (సి అండ్ బి)క్రాంతి గాడ్ 1, ఆటపట్టు (సి)అమన్‌జ్యోత్ (బి)స్నేహ్ రాణా 31, పెరీరా (సి అండ్ బి)శ్రీచరణి 22, హర్షిత సమరవిక్రమ (రనౌట్) అమన్‌జ్యోత్/రీచా ఘోష్ 33, కవిషా దిల్హారి (సి)అమన్‌జ్యోత్ (బి)శ్రీచరణి 14, నీలాక్షి డి-శిల్వ (సి)శ్రీచరణి (బి)వైష్ణవి శర్మ 2, కౌషాణి (సి)రనౌట్)క్రాంతి గాడ్/రీచా ఘోష్ 11, షాషిని గింహానీ (సి)మంధాన (బి)వైష్ణవి శర్మ 0, కావ్యా కవింది (రనౌట్)శ్రీచరణి/రీచా ఘోష్ 1, మల్కి మదర (నాటౌట్) 1, అదనం 12. (20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 128 పరుగులు.

**వికెట్ల పతనం:** 1/2, 2/38, 3/82, 4/104, 5/109, 6/121, 7/122, 8/126, 9/128 బౌలింగ్: క్రాంతి గాడ్ 3-0-21-1, అరుంధతి రెడ్డి 3-0-22-0, స్నేహ్ రాణా 4-1-11-1, అమన్‌జ్యోత్ కౌర్ 2-0-11-0, వైష్ణవి శర్మ 4-0-32-2, శ్రీచరణి 4-0-23-2.

**ఇండియా మహిళల ఇన్నింగ్స్:** మంధాన (సి)కావ్య కవింది (బి)కవిషా దిల్హారీ 14, షెఫాలీ వర్మ (నాటౌట్) 69, జెమీమా రోడ్రిగ్స్ (సి)కవిషా దిల్హారి (బి)కావ్యా కవిందు 26, హర్మన్‌ప్రీత్ కౌర్ (బి)మల్కీ మదార 10, రీచా (నాటౌట్) 1, అదనం 9. (11.5ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 129 పరుగులు.

**వికెట్ల పతనం:** 1/29, 2/87, 3/128

బౌలింగ్: మదారా 2.5-0-22-1, కవింది 3-0-32-1, దిల్హారీ 2-0-15-1, రణవీరా 2-0-31-0, ఆటపట్టు 1-0-17-0, గింహానీ 1-0-12-0.





# 29 నుంచి ఇండియన్ హాకీ లీగ్

## - సూర్మా హాకీ క్లబ్ కెప్టెన్లుగా హర్మన్‌ప్రీత్, సవిత

చెన్నై: ఈనెల 29నుంచి రాంచీ వేదికగా మహిళల, జనవరి 4నుంచి మూడు వేదికల్లో పురుషుల ఇండియన్ హాకీ లీగ్(హెచ్‌ఐఎల్) ప్రారంభం కానుంది. గత సీజన్ విజేత శ్రాచి రార్హ్ బెంగాల్ టైగర్స్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో దిగనుండగా.. భారత హాకీ జట్టు కెప్టెన్లు హర్మన్ ప్రీత్ సింగ్, సవిత పునియా సూర్మా హాకీ క్లబ్ కెప్టెన్లుగా బరిలో దిగనున్నారు. భారత జట్టుకు సారథ్యం వహిస్తున్న హర్మన్‌ప్రీత్ సింగ్, గోల్ కీపర్ సవిత సూర్మా హాకీ క్లబ్ సారథులుగా ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఆ క్లబ్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. 2025-26 ఇండియన్ లీగ్(హెచ్‌ఐఎల్)లో వీరిద్దరూ సూర్మా క్లబ్ తరఫున బరిలో దిగనున్నారు. గొప్ప డ్రాగ్ ఫ్లికర్‌గా పేరు గడించిన హర్మన్‌ప్రీత్ ఆ క్లబ్‌కు సారథ్యం వహించడం జట్టు బలాల్లో ఒకటిగా ఉంది. గత హెచ్‌ఐఎల్ సీజన్‌లో సూర్మా పురుషుల జట్టు 3వ స్థానంలో నిలువగా.. మహిళలజట్టు రన్నరప్‌గా నిలిచింది. సారథ్య బాధ్యతలు అందుకున్న అనంతరం హర్మన్‌ప్రీత్ మాట్లాడుతూ.. జట్టు కెప్టెన్‌గా ఎంపిక ఎప్పుడూ ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుందన్నాడు. గత సీజన్‌లో 3వ స్థానంలో నిలువడం తమజట్టుకు ప్రత్యేక అనుభూతిని అందించిందని, ఆ సీజన్‌లో 3వ స్థానంలో నిలువడంతో విశ్వాసాన్ని పొందామని, ఈసారి టైటిల్ సాధనే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నట్లు హర్మన్‌ప్రీత్ పేర్కొన్నాడు. ఇక సవిత గోల్ కీపర్‌గా భారత్‌కు చిరస్మరణీయ విజయాలను అందించింది. భారత మహిళలజట్టుకు ఆడిన సలీమా టెటే వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. ఇక సలీమా ఆటగాళ్లలో స్ఫూర్తి నింపడంలో ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఆమె చురుకుదనం జట్టుకు వెన్నెముకగా నిలుస్తుందన్నారు. గత సీజన్‌లో మహిళలజట్టు రన్నరప్‌గా నిలువడంలో కీలకపాత్ర పోషించింది. 'సలీమా, నేను వేర్వేరు విభాగాలని, కానీ మా ఇద్దరి ఉద్దేశ్యం ఈసారి టైటిల్ కొట్టమేనని వైస్ కెప్టెన్ సలీమా టెటే పేర్కొంది. సవిత కెప్టెన్సీలో దేశవాళీ క్లబ్‌లలో ఆడడం గర్వంగా ఫీల్ అవుతానని, ఆమె అనుభవం, నిర్దేశిత ప్రమాణాలు తమందరినీ ముందుండి నడుపుతాయని ఆమె తెలిపారు.

జట్టు ముందుకు సాగడానికి ఏమి అవసరమో ఆమెకు తెలుసని, దానికి అనుగుణంగానే ఆటగాళ్ల ప్రదర్శన చూపాలని ఆమె కోరుకుంటుందని అన్నారు. 29న సూర్మా మహిళల జట్టు తన తొలి లీగ్ మ్యాచ్‌లో శ్రాచి రార్హ్ బెంగాల్ టైగర్స్‌తో మ్యాచ్ ఆడనుంది. రాంచీ వేదికగా మొత్తం ఆరు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక పురుషుల జట్టు జనవరి 4న చెన్నైలో డిఫెండింగ్ ఛాంపియన్ శ్రాచి రార్హ్ బెంగాల్ టైగర్స్‌తో తలపడనుంది. పురుషుల టోర్నమెంట్ చెన్నై, రాంచీ, భువనేశ్వర్ వేదికలుగా జరగనుంది.

## ఘనంగా రైతుల దినోత్సవం



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** రైతు పంట పండించకపోతే ప్రపంచంలో ఏ ఒక్కరు బ్రతకలేరు అందుకే రైతుని రారాజు అంటారని ఏజిఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక నారాయణ పాఠశాలలో రైతుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజిఎం కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని రైతులు పంటలు పండిచేందుకు వారు పడే కష్టాల గురించి వివరించారు. ఎవరైనా వారు చేసే వ్యాపారంలో నష్టం వస్తే అది మానేసి వేరే వ్యాపారం మొదలు పెడతారు కానీ ఒక్క రైతు మాత్రమే కష్టమొచ్చినా, నష్టమొచ్చిన వ్యవసాయాన్ని అపడు అంత గొప్పవారు రైతు, నిజానికి ఆ రైతు లేకుంటే ఈ భూమ్మీద ఆకలి చావులు ఎన్నో జరిగేవి... కనుక మన దేశానికి రక్షణగా జవాన్ ఎంత అవసరమో రైతు కూడా అంతే అవసరం అని వివరించారు,అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వెన్నపూస హరిత రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి రైతుని మనమందరం గౌరవించాలని, రైతు అనే వారు లేకుంటే మానవ మనుగడ ఉండ దని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వేసిన ఫార్మర్స్ వేషధారణ ఆహు తులను ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్‌లో వసతులపై కమిషనర్ ఆరా



**లక్కిరెడ్డిపల్లి –సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** లక్కిరెడ్డిపల్లె మార్కె ట్ యార్డ్ వసతులపై మార్కెట్ ఐఏఎస్ కమిషనర్ ఎం విజయ సునీత ఆరా తీశారు. మంగళవారం ఆమె లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ తో కలిసి మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్ మాట్లాడుతూ రైతు బజారు, మార్కెట్ కు కాంపౌండ్ అసం పూర్తిగా ఉందని దాని వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కమిషనర్ విజయ సునీత కు వివరించగా, ఆమె వెంటనే ప్రభుత్వంతో చర్చించి త్వరితగిన కాంపౌండ్ పూర్తి చేయుటకు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రతీ మంగళవారం జరిగే జీవాల సంతకు వచ్చే రైతులకు వ్యాపారస్తులకు ఉచితంగా అన్నదానం చేస్తున్న మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్ ను ఆమె అభినందించారు.

## రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థిని జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపిక




**నంద్యాల– సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** రామకృష్ణ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువు తున్న దూదేకుల హాసిని విశాఖపట్నం దగ్గరలోని గాజువాకలో నిర్వహించినటువంటి స్టేట్ మీట్లో ప్రతిభను చూపి 51 వ జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపిక కావటం కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు ఈ నెల 25 నుండి 28వ తేదీ మధ్యలో పశ్చిమ బెంగాల్లో నిర్వహించ బడతాయి. హాసిని జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావటం ఆమె కృషి, క్రీడపై ఉన్న నిబద్ధతకు నిదర్శనం. కబడ్డీలో ఆమె చూపిన ప్రతిభతో కళాశాలకు మంచి పేరును తీసుకువచ్చింది. ఈ సందర్భంగా రామకృష్ణ డిగ్రీ కళాశాలల చైర్మన్ రామకృష్ణారెడ్డి, డైరెక్టర్స్, ప్రిన్సిపల్, అధ్యాపకులు హాసిని ని అభినందిస్తూ, పోటీల్లో ఆమె ఉత్తమంగా రాణించి కళాశాలకు మరిన్ని ఘనతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ విజయము ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తూ, క్రీడల పట్ల కళాశాల ఇచ్చే ప్రోత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా హాసిని మాట్లాడుతూ తనను ఈ స్థాయికి ప్రోత్సహిస్తూ ఉన్నటువంటి కళాశాల చైర్మన్, డైరెక్టర్, ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులకు అలాగే నంద్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ సుబ్రహ్మణ్యంకు కృతజ్ఞతలు తెలిపింది.

## దోమల నివారణకు ఫాగింగ్‌తో చర్యలు...!

### - 43వ డివిజన్ కార్పొరేటర్ అలీ షేర్ ఇసాక్



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** అనంతపురం పట్టణంలోని 43వ డివిజన్ పరిధిలో దోమల నివారణకు మంగళ వారం నాడు సాయంత్రం కార్పొరేటర్ అలీ షేర్ ఇసాక్ ఆధ్వర్యంలో వైరల్ జ్వరాలు డెంగ్యూ మలేరియా టైఫా యిడ్ లాంటి మెసేజ్ వరాల ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఫాగింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తడి చెత్తను పొడిచెత్తను వేరువేరుగా చేసి, రోజు వస్తున్నా మున్సిపాలిటీ చెత్త బండిలో వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ సభ్యులు బాగేపల్లి కిషోర్ బాబు ధనుబాబు వడ్డే గణేష్ వడ్డే నవీన్ యశ్వంత్ తలారి నరేంద్ర షేక్ జహీర్ వడ్డే నాని వడ్డే సాయి తదితరులు పాల్గొన్నారు.

### అంతర్ జిల్లాల సబ్ జూనియర్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్ షిప్

## రాష్ట్ర విజేత వేంపల్లి బాలుర ఉన్నత పాఠశాల జట్టు






**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 23 :** అనంతపురం జిల్లా గుంతకల్ లోని మాంటిస్సోరి హై స్కూల్ నందు డిసెంబర్ 20 నుండి 22వ తేదీ వరకు జరిగిన అంతర్ జిల్లాల సబ్ జూనియర్ గోల్ షాట్ బాల్ రాష్ట్రస్థాయి విజేతగా నిలిచి కప్పు కైవసం చేసుకున్న వేంపల్లి బాలుర ఉన్నత పాఠశాల జట్టును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి అభినందించారు. ఈ పోటీలో చక్కని ప్రతిభ కనబరిచిన 9వ తరగతి చదువుతున్న గణేష్, గోపీనాథ్ రెడ్డి, గురు చరణ్ అనే విద్యార్థులు జాతీయస్థాయి జట్టుకు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ పోటీలో పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచేలా సాధన చేయించిన ఫిజికల్ డైరెక్టర్ మరియు విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. కఠోర సాధన ఎందులోనైనా విజయాన్ని సాధించేలా చేస్తుందని చెప్పడానికి ఇది ఒక తార్కానమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగుంటుందని సాధన ద్వారా దాని వెలికి తీసినప్పుడే గుర్తింపు వస్తుందని సూచించారు. మొన్న జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాఠశాల విద్యార్థులు తయారుచేసిన ప్రయోగానికి ప్రథమ బహుమతి రావడం సంతోషదాయకమని పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థులు చక్కని ఆటతీరుతో కప్పు కైవసం చేసుకోవడం సంతోషదాయకమని ఫిజికల్ డైరెక్టర్స్ శ్రీ నిశాల్ అబ్రహం, ప్రమీల కుమారి హర్షం వ్యక్తం చేశారు.

విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేస్తూ చక్కని ఆట తీరుతో మరిన్ని క్రీడా పోటీలలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### అరుదైన సస్త్ర చికిత్స

## మన ధరణి నర్సింగ్ హోమ్‌కే సాధ్యం

**- తక్కువ ఖర్చుతో అధునాతనమైన వైద్యం**
**- చెన్నై, బెంగలూరు వెళ్లినా దొరకని వైద్యం ఇక్కడ లభించును**

**ంఅన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 23:** తక్కువ ఖర్చుతో చెన్నై, బెంగళూరు తదితర చోట లభించని వైద్యం కేవలం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి టౌన్ గాలివీడు రోడ్డు లో ధరణి హాస్పిటల్ నందు అత్యాధునికమైన వైద్యం లభిస్తోందని పట్టణంలోని పలువురు చర్చించుకుంటున్నారు. అతితక్కువ కాలంలోనే నూతనంగ ఏర్పాటుచేసిన ఈ ధరణి హాస్పిటల్‌లో నిరుపేదలకు అత్యాధునికమైన వైద్యం తక్కువ ఖర్చు తో లభించడంతో పేదలకు ఆ వైద్యశాల ఆదర్శంగా మారింది. ఇందుకు నిదర్శనంగా కలకడ మండలం కల్లూరుపల్లి కి చెందిన 23 సంవత్సరాల వయసుగల నాగప్రసాద్ కూలి పని చేసుకుని జీవనం సాగిస్తుండగా శుక్రవారం రాత్రి కలకడ సమీపంలో ప్రమాదం (ఆక్సిడెంట్) చోటుచేసుకుని కడప రిమ్స్ తీసుకెళ్లగా అక్కడ అన్ని విధాల సిటీ స్కానింగ్ ల చేసి దవడ ఎముక విరిగిందని చెప్పగా మెరుగైన వైద్యం కోసం చెన్నై బెంగళూరు కివెళతామని చెప్పడంతో కొందరు పక్కింటి వాళ్ళు రాయచోటిలోని ధరణి హాస్పిటల్ నందు



అత్యాధునికమైన వైద్యం లభిస్తోందని చెప్పగా తక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేయడంతో ఆపరేషన్ విజయ



వంతంగా సాగడంతో ఆ బాధితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆపరేషన్ చేసిన వైద్యులలో డాక్టర్ రేవూరీ ధరణి కుమార్ (జనరల్ సర్జన్) అదేవిధంగా డాక్టర్ కార్తీక్ (ఫెసియో మాక్సిలరీ), వైద్య సిబ్బందిల సహకారంతో ఈ ఆపరేషన్ విజయ వంతం చేయడం జరిగిందని వారు తెలిపారు. కావున పట్టణంలోని ప్రతి ఒక్కరు జరిగిందని వారు తెలిపారు. కావున పట్టణంలోని ప్రతి ఒక్కరూ అత్యాధునికమైన వైద్యం కోసం పట్టణంలోని ధరణి హాస్పిటల్‌ను సంప్రదించగలరని కోరడమైనది.

### అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించిన

## మార్కెటింగ్ కమిషనర్ విజయ సునీత

**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 23**
పులివెందుల మార్కెట్ యార్డ్, అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను మార్కెటింగ్ కమిషనర్ విజయ సునీత పరిశీలించారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత మంగళవారం పులివెందుల మార్కెట్ యార్డ్, నిరుపయోగంగా ఉన్న బననా ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బి.టెక్ రవి ఈ యూనిట్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో, కమిషనర్ ఈ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు.

**పునరుద్ధరణపై సాధ్యాసాధ్యాల పరిశీలన:** సుదీర్ఘ కాలంగా నిలిచి పోయిన అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను





తిరిగి ప్రారంభించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను, కమిషనర్ నిశితంగా పరిశీలించారు.
ఈ యూనిట్ ద్వారా రైతులకు ఎంతవరకు లబ్ధి చేకూరుతుందనే అంశంపై అధికారులతో చర్చించారు.

**ఈ–నామ్ అమలుపై ప్రశంస:** మార్కెట్ యార్డులో పారదర్శకత కోసం అమలు చేస్తున్న ఈ–నామ్ పద్ధతిని ఆమె అభినందించారు. ఇది రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో శుభపరిణామమని పేర్కొన్నారు.

**అంతర్జాతీయ మార్కెట్ అనుసంధానం:** పులివెందుల ప్రాంత అరటి నాణ్యతకు అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉందని, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా రైతులకు మరింత లాభం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలిపారు.
బి.టెక్ రవి నియోజకవర్గ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చాను అని సదుపాయాల కల్పనపై త్వరలోనే స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తాము.” – విజయ సునీత మార్కెటింగ్ కమిషనర్,

గడ్డం అమర్నాథ్ యాదవ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం మరియు బి.టెక్ రవి సహకారంతో ఈ యూనిట్ సాధ్యాసాధ్యాలను పరిశీలించాడానికే కమిషనర్ క్షేత్రస్థాయిలో చూసుందుకె పులివెందులకు వచ్చారు అని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే మా ప్రాధాన్యత అని, కోల్డ్ స్టోరేజ్ మరియు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచి మార్కెట్ యార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు, డీడీ లావణ్య, ఏడీఎం ఆజాద్ వలి, మార్కెట్ యార్డ్ పాలక మండలి సభ్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )